Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SRIVASTASA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 136 విశాఖపట్నం, 07 మార్చి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మాజీ సైనికులకు ఎంపీ ల్యాడ్స్ నిధులు అందించిన రాజ్యసభ ఎంపీ జీవీఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తూర్పు నౌకాదళ కమాండ్, విశాఖపట్నంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో, ECHS-పాలీక్లినిక్, విశాఖపట్నంలో నమోదు చేసుకున్న మాజీ సైనికుల ప్రయోజనం కోసం తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి అనేక సౌకర్యాలను మంజూరు చేసినందుకు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకు ఈఎన్‌సీ అధికారులు, వైద్యులు మరియు మాజీ సైనికుల సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాజీ సైనికుల ప్రయోజనం కోసం అందించిన వివిధ ఆస్తులు మరియు సౌకర్యాలలో అంబులెన్స్, మెడికల్ డయాగ్నస్టిక్ పరికరాలు, మందుల నిల్వ సౌకర్యాలు, కార్యాలయ ఫర్నిచర్, సీటింగ్ మరియు ఇతర సౌకర్యాలు ఉన్నాయి.

ఈ సందర్భంగా నేవీ సీనియర్ అధికారులు, పాలీక్లినిక్ వైద్యులు, మాజీ సైనికుల ప్రతినిధులు ఎంపీ జీవీఎల్ నరసింహారావుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సైనికుల సంక్షేమానికి గతంలో ఏ ఎంపీ ఎంపీ ల్యాడ్స్ నిధులు ఇవ్వలేదన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ, మాజీ సైనికుల సంక్షేమానికి ఎంపీల్యాడ్స్ నిధులను అత్యంత సమర్థంగా, అర్థవంతంగా

(మిగతా 2లో)

## విమ్స్ లో అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) నందు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున్ తెలిపారు. బుధవారం రెండు కోట్ల రూపాయలతో అత్యాధునిక పరికరాలతో కూడిన గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాన్ని, బర్న్స్ వార్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లగా విమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే అవసరమైన వైద్యులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నియమించింది అన్నారు. తద్వారా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్ లో అందుబాటులోకి వచ్చాయన్నారు. గడిచిన రెండేళ్లగా ఓపి, ఐపి మూడంతులు పెరిగిందన్నారు.

**రూ .2కోట్లతో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం**

అత్యాధునిక వైద్య పరికరాలతో కూడినటువంటి

(మిగతా 2లో)

## జగన్ 'విశాఖ విజన్' ప్రకటనపై షర్మిల తూట్లు

**అమరావతి:** 'విశాఖ విజన్' పేరుతో సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. పరిపాలనా రాజధానిలో ఇన్నాళ్లూ పాలన మొదలు పెట్టడానికి ఏం అడ్డొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పదేళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు కాదా? అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.

"పరిపాలనా రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్లుగా మోసం చేయడం మీ చేతకాని కమిట్‌మెంట్. ఐటీ హిల్స్ నుంచి



దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా.. చూస్తూ ఉండటం మీ రోడ్

(మిగతా 2లో)

## సూటు.. బూటు.. మెడలో ఐడి.. అమ్మవారి ప్రొటోకాల్ దర్శనం



విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై నకిలీ ఇన్ కమ్ టాక్స్ అధికారి హల్ చల్ చేశాడు. రెండున్నర సంవత్సరాలుగా ఫేక్ ఐడి కార్డులతో అమ్మవారి ప్రొటో కాల్ దర్శనం చేసుకుంటూ హడావిడి చేస్తున్నాడు. ఆలయ సిబ్బందికి అనుమానం రావడంతో నిఘా పెట్టిన ఆలయ అధికారులకు రెడ్ హ్యాండ్ గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీంతో ఇతగాడి అసలు వ్యవహారం మొత్తం గుట్టురట్టు అయ్యింది.

తనకి తాను ఇన్ కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారినంటూ పరిచయం చేసుకున్నాడు. విజయవాడ కనకదుర్గ ఆలయంలో ప్రోటోకాల్ దర్శనం ఇప్పించాలని బురిడీ కొట్టించాడు. చివరికి సదరు వ్యక్తిని దుర్గగుడి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మవారి ఆలయానికి వచ్చి వెళ్ళినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

మాచవరం ప్రాంతానికి చెందిన భరత్ భూషణ్ అనే వ్యక్తి, తాను ఐఆర్ఎస్ అధికారి అంటూ నమ్మబలికాడు. దుర్గగుడి సిబ్బందికి ఐటీ అధికారిగా పరిచయం చేసుకుని ప్రోటోకాల్ దర్శనం కోసం సంప్రదిస్తూ వచ్చాడు.

అయితే అనుమానం వచ్చిన ఆలయ సిబ్బంది మార్చి 5వ తేదీన అమ్మవారి దర్శనానికి వచ్చిన భరత భూషణ్‌ను

(మిగతా 2లో)

## జాతీయ వయోశ్రీ యోజన పథకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వయో వృద్ధులకు ప్రధాని మోడీ ఆసరా రాజ్య సభ సభ్యులు జీవీల్ నరసింహారావు వయోశ్రీ లకు బాసట .

మంగళపాలెం శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణం లో వయోశ్రీ ఉపకారణం ల గుర్తింపు శిబిరం కు ముఖ్య అతిధి గా విచ్చేసిన గౌరంగా దర్శనదాస్ డీన్, భక్తి వేదాంత విద్యాపీట్, ముంబై విచ్చేసారు. వారు ప్రసంగిస్తు ప్రధాని మోడీ దివ్యంగులు, వయోశ్రీ ల సంక్షేమం కోసం అనేక పథకాలు ను రూపొందించారు అని వీరికి విద్యా ఉపాధి అవకాశాలు లో రిజర్వేషన్ పెంచారు అని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవే అని ఆత్మ సాక్షాత్కారం పొందిన వారు ధన్యజీవులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వయో వృద్ధులు దివ్యంగులు సంక్షేమ శాఖ అధికారి గేదల జగదీశ్ బాబు, కొత్తవలస ఎంపీడీఓ, మరియు రాపర్తి జగదీశ్ కుమార్ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఇస్కాన్ ప్రతినిధి సుబ్బారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అలింకో

(మిగతా 2లో)

## ఏయూతో ఏపీ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఎంఓయూ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గ్రౌండ్ వాటర్-వాటర్ ఆడిట్ విభాగం అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రెండు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా భూగర్భ జలశాఖ సిబ్బందికి అవసరమైన శిక్షణ, పరిశోధన ప్రాజెక్టుల నిర్వహణ, ఏయూ విద్యార్థులకు ప్రత్యక్ష నైపున్య శిక్షణ అందించడం తదితర అంశాలలో రెండు సంస్థలు కలసి పనిచేస్తాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నిత్యం సమాజంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలను గుర్తించి పరిష్కారాలు చూపే బాధ్యతను ఏయూకు ఇవ్వాలని సూచించారు. వీటిని అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా తాము పని చేస్తామన్నరు. అదే విధంగా ఏయూలోని పరిశోధకులు

(మిగతా 2లో)

## నీటి అడుగున మెట్రో.. ప్రారంభించి ప్రయాణించిన మోదీ



కోల్‌కతా: భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్‌ప్లనేడ్ నుంచి హావ్‌డా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని వెళ్లారు.

ప్రధాని వెంట భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు మెట్రో ప్రాజెక్టులను మోదీ నేడు ప్రారంభించారు.

**హుగ్లీ అండర్‌వాటర్ మెట్రో.. నదీగర్భ రైలు ప్రయాణం విశేషాలివే..!**

దేశంలో తొలిసారి 1984లోనే మెట్రో సేవలు మొదలైంది కోల్‌కతా నగరంలోనే. తాజాగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులతోనూ మరో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఈస్ట్ - వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. కోల్‌కతా ఈస్ట్ - వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా.. 10.8 కి.మీ. భూగర్భంలో ఉంటుంది. ఇందులో హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కి.మీ.ల మేర ఉన్న లైనులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని 45 సెకన్లలో దాటే మెట్రోరైలు కోల్‌కతా ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది.

ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్‌కు ఫిబ్రవరి 2009లో పునాది పడింది. అండర్ వాటర్ మార్గం నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. ప్రకృతి విపత్తుల్ని సైతం తట్టుకునేలా ఈ కారిడార్‌ను బ్రిటన్‌కు చెందిన పలు ప్రఖ్యాత సంస్థల సహకారంతో నిర్మించారు. ప్రస్తుతం హావ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గరిష్ఠంగా 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది.

## రైతుల ఖాతాల్లో రూ.37.13 లక్షల పెట్టుబడి రాయితీ జమ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గతేడాది డిసెంబర్ మాసంలో సంభవించిన మిచాంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో నేడు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు.

2023 సం.లో వచ్చిన కరువు, మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వలన నష్ట పోయిన వ్యవసాయ, ఉద్యాన వన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు.

జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు,జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామితో కలిసి పాల్గొన్నారు.

మిచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లాలోని 4 మండలాల్లో గల 218.43 హెక్టార్లలో 826 మంది రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. వారందరికీ రూ.37.13 లక్షల ఇన్ పుట్ సబ్సిడీని నేడు రైతుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం నమూనా చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019 సం. ఖరీఫ్ నుండి 2023సం. మిచాంగ్ తుఫాను వరకు మొత్తం 693.03 హెక్టర్లలో 3,369 మంది రైతులకు రూ.100.40 లక్షల ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించి నట్లు చెప్పారు. విపత్తుల కారణంగా 33 శాతం కంటే ఎక్కువ పంటలు నష్టపోయిన రైతులకు రాబోయే సీజనులో పంటలు తీసుకోవడానికి లేదా దిగుబడి తగ్గింపును భర్తీ చేయడానికి అవసరమైన విత్తనం, ఎరువులు, ఇతర ఇన్ పుట్ లను కొనుగోలు చేయడానికి సహాయం చేయడం కోసం ఇన్ పుట్ సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.58.10 లక్షల వ్యయంతో భూగర్భ మురుగనీటి పైపులుకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా భూగర్భ మురికి నీటి పైపులైను మార్పు చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 3వ జోన్ 15వ వార్డు పరిధిలోని జె.ఆర్.నగర్, వెంకోజిపాలెం, ఉమా నగర్, దుర్గా నగర్ తదితర ప్రాంతాలలో భూగర్భ మృగనీటి పైపులైన్లను మార్పు చేసేందుకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

(మిగతా 2లో)



(మొదటి పేజీ తరువాయిలు)

## విశాఖపట్నంలో మాజీ సైనికులకు ఎంపీ ల్యాడ్స్ నిధులు

వినియోగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసీహెచ్ఎస్-పాలిక్లినిక్‌ని ఏ కేటగిరీకి అప్‌గ్రేడ్ చేయడానికి మరియు విశాఖపట్నంలోని కొత్త, అల్ట్రా మోడ్రన్ ఐఎన్ఎస్ కళ్యాణి హాస్పిటల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ జీవీఎల్ హామీ ఇచ్చారు.

## విమ్స్ లో అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు

గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం విమ్స్ హాస్పటల్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇందుకోసం రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేయగా అందులో ప్రభుత్వం రూ.1.44 కోట్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.53 లక్షల రూపాయల విలువైన పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా గ్యాస్ట్రోఎంట్రాలజీకి సంబంధించినటువంటి సర్జరీలను, వైద్య పరీక్షలను సులభంగా రోగులకు అందించవచ్చు అన్నారు. ఈ విభాగానికి సంబంధించి ఇద్దరు గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు, ఒక సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు విమ్స్ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారు అన్నారు..

**18 బెడ్స్ తో బర్న్స్ వార్డు**

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన రోగులు కోసం విమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేకంగా 18 బెడ్స్ తో అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొని రావటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వార్డు నందు 40 శాతం కంటే తక్కువ కాలిన వారికి చికిత్స చేయడం జరుగుతుందన్నారు.

**ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు..**

విమ్స్ ఆసుపత్రి నందు అన్ని రకాల సర్జరీలు ఇతర వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందని కలెక్టర్ మల్లికార్జున్ తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి చేసిన విమ్స్ ఆస్పత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు ఒక వరం అన్నారు.

ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ 'విశాఖ విజన్' ప్రకటనపై షర్మిల తూట్లు

మ్యాప్. ఆంధ్రుల తలమానికం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్. గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం.. ఇదే విశాఖపై వైకాపా విజన్" అని షర్మిల వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## సూటు.. బూటు.. మెడలో ఐడి.. అమ్మవారి ప్రొటోకాల్ దర్శనం

ప్రశ్నించి ఐడి కార్డులు చూపించాలని అడిగారు. దీంతో పొంతన లేని సమాధానాలు చెప్పడం, ఐడి కార్డులను మార్చి మార్చి చూపిస్తున్న విధానంతో అనుమానం వచ్చిన దుర్గగుడి సిబ్బంది వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఇన్‌కం టాక్స్ కార్యాలయంలో అటువంటి పేరు గల వ్యక్తి లేరని సమాధానం రావడంతో పోలీసులకు దుర్గగుడి సిబ్బంది అప్పచెప్పారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు భరత్ భూషణ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఏయూతో ఏపీ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఎంఓయూ

గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ విభాగంతో కలసి పనిచేస్తామన్నారు. విద్యార్థుల శక్తిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏపి గ్రౌండ్ వాటర్ అండ్ గ్రాండ్ వాటర్ ఆడిట్ విభాగం డైరెక్టర్ జాన్ సత్యరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్, ఏయూ జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.ఎస్.ఎన్ రెడ్డి, ఆచార్య ఇ. ఎన్ ధనుంజయ రావు, ఆచార్య ఏ. యుగంధర రావు, ఆచార్య ఏ.వి.ఎస్.ఎస్ ఆనంద్ విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వయోశ్రీ యోజన పథకం

ప్రతినిధులు సోమనాథ్, అంకిత్, సోనాలి, గౌరీరెడ్డి,సీతం సుభాకర్, సుజాత, సుకన్య, కోటేశ్వరరావు అధిక సంఖ్య లో పాల్గొన్న వయోశ్రీ లకు సేవలు అందించారు అని కార్యక్రమం కోఆర్డినేటర్ రూపాకుల రవి కుమార్ తెలియచేసారు.

## రూ.58.10 లక్షల వ్యయంతో భూగర్భ మురుగనీటి పైపులుకు మేయర్ శంకుస్థాపన

సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా 15వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా పురాతన భూగర్భ డ్రైనేజీ స్థానంలో నూతనంగా మురికి నీటి పైప్లైన్లను వేసేందుకు శంకుస్థాపన చేసామన్నారు.

అలాగే 15 వార్డుకు సంబంధించి ఇప్పటికే వార్డులో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసామని తెలిపారు.

అనంతరం విశాఖ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని విశాఖ నగర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి వైయస్సార్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, వైయస్సార్ సిపి నాయకులు గిరి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**విశాఖ సమాచారమ్**

**ప్రతులకు, ప్రకటనలకు**

**సెల్: 9393949345, 8247526179**


# మహిళ ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న జివిఎంసి లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జోన్-4 నోవాటెల్ సమీప సముద్ర ప్రాంతములో మహిళ ఆత్మహత్యాయత్నాన్ని జివిఎంసి లైఫ్‌గార్డులు బుధవారం అడ్డుకుని ప్రాణాలను కాపాడారని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పత్రికాప్రకటన ద్వారా తెలిపారు.

పరవాడ, లంకెలపాలెం, రాముల వారి వీధికి చెందిన ఎం.రామలక్ష్మి (27) కుటుంబ సమస్యల కారణంగా బుధవారం ఉదయం 11:45 గంటలకు తన కుమారుడితో కలిసి నోవాటెల్ సమీప బీచ్ ప్రాంతములో ఆత్మహత్యకు ప్రయత్నించగా జివిఎంసి లైఫ్‌గార్డులు టి.పోలి రాజు, ఎం.ధనరాజు ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొని ప్రాణాలు కాపాడి, ఆమెకు కౌన్సెలింగ్ చేసి సంబంధిత పోలీసులకు అప్పగించారని కమీషనర్ తెలిపారు.

విశాఖపట్నం బీచ్‌లలో ప్రమాదవశాత్తు సముద్రంలోకి ప్రవేశించి ప్రమాదాలను ఎదుర్కొనే పర్యాటకులు, యాత్రికులను జివిఎంసి లైఫ్‌గార్డులు నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా ఒంటరిగా బీచ్‌లకు వెళ్లే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి సముద్రంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడుతున్నారని కమిషనర్ పేర్కొనారు. ప్రమాదాలు, ఆత్మహత్యా ప్రయత్నాలను నివారించి బాధ్యతాయుతంగా బీచ్ అందాలను ఆస్వాదించాలని ప్రజలను కోరారు.

# 10, 12 వార్డులలో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర అభివృద్దే లక్ష్యంగా నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు బుధవారం ఆమె రెండవ జోన్ 10, 12 వార్డులలో తూర్పు నియోజకవర్గం ఎంవివి సత్యనారాయణ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నగర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శాంతినగర్ తదితర ప్రాంతాలలో సుమారు కోటి 60 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు గెడ్డలకు, ఆర్.సి.సి. వాటర్ డ్రైన్లు నిర్మాణానికి, 12వ వార్డులో శ్రీకాంత్ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు 31.39 లక్షల వ్యయంతో చైన్ మెస్ లింకు కల్వర్టులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. అలాగే వార్డులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా విశాఖ తీర ప్రాంతాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని, ముఖ్యమంత్రి విశాఖను పరిపాలనా రాజధానిగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అక్రమాన్ని రోహిణి, వైయస్సార్సీపి నాయకులు, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరో రెండు కుటుంబాలకి సాయం చేసిన వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వెంకటేష్ అభిమానులకి ఆపన్న హస్తం అందించే వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ప్రమాదవశాత్తు గాయపడి ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న రెండు కుటుంబాలకి సాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు..పిఠాపురం ప్రాంతానికి చెందిన వడ్డి నాని కుటుంబం ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితి లో హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు.. వైద్య అవసరాల కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు 20వేల రూపాయల తక్షణ సాయంగా హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యుడు కాకినాడ టెంపుల్ శేఖర్ ద్వారా వారి కి అందజేశారు.

అలాగే ప్రమాదవశాత్తు గాయపడి చేతి కి సర్జరీ చేసుకోలేని స్థితి లో వున్న ఏలూరు సీతం పేట కి చెందిన వెంకటేష్ కి హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు తణుకు బత్తిన బాలాజీ ద్వారా 15200 తక్షణ సాయం గా అందజేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు తెలియజేశారు..ఈ కార్యక్రమాలన్నీ ఇంత సేవా భావం తో చేయడానికి వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులందరి సహకారం మరువలేనిది అని అన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లపై జివిఎంసి కమిషనర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 8వ తేదీ నిర్వహించే శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి అధికారులను ఆదేశించారు. బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనే ఆయన చాంబర్లలో శివరాత్రి సందర్భంగా నగర ప్రజలకు కల్పించే భద్రత మరియు పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై జివిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నగరంలోని తీర ప్రాంతాలలోని బీచ్ల లలో స్నానాలు చేసేందుకు లక్షలాదిమంది భక్తులు రానున్నారని, వారికి భద్రతా ఏర్పాట్లు తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. నగరంలో అప్పికొండ, కోస్టల్ బ్యాటరీ, ఆర్కే బీచ్, పెద్ద జాలారిపేట, అప్పుఘర్, ఋషికొండ, తేనేటి పార్కు, జోడిగుడ్లపాలెం తదితర ప్రాంతాలలో ఎంతో మంది భక్తులు స్నానాలకు వస్తారని, వారందరికీ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా అప్పికొండ బీచ్ వద్ద శివాలయానికి అత్యధికంగా భక్తులు వస్తారని అక్కడ రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. అప్పికొండతో పాటు అన్ని బీచ్ ప్రదేశాలలో 60 లీటర్ల లిట్టర్ బిన్లు, మొబైల్ టాయిలెట్స్, పింక్ టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్తు, బారికేట్లు, పారిశుధ్యం, మెడికల్ క్యాంపులు, గజఈతగాళ్ళ ఏర్పాటు, మైక్ అనౌన్స్మెంట్ సిస్టం, చలివేంద్రం మొదలైన ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా విశాఖ నగర పరిధిలో 77 పైనే శివాలయాల ఉన్నాయని ఆయా ప్రాంతాలలో అదనంగా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి నిరంతరం పరిశుభ్రపరచడంతోపాటు చలివేంద్రాలు, మజ్జిగ, బారికేట్లు ఏర్పాటు చేయాలన్నారు. మహాశివరాత్రి సందర్భంగా నగరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శి 8, 9 తేదీలలో విధుల్లో ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. గత శివరాత్రి కంటే మెరుగైన ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగ కుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అందరి జోనల్ కమీషనర్ లను కమీషనర్ ఆదేశించారు.

అలాగే సముద్ర తీర ప్రాంతాలలో స్నానాల ఘాట్లు వద్ద జివిఎంసి గజఈతగళ్ళను ఏర్పాటు చేయాలని, మరింత భద్రతా ఏర్పాట్ల కొరకు ఘాట్లు వద్ద బోట్లు, గజఈతగళ్ళను అందుబాటులో ఉంచేందుకు జె.డి. ఫిషరీస్ వారికి లేఖ రాయాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావును ఆదేశించారు.

## అంతర్ జిల్లాల హాకీ పోటీలకు క్రీడాకారిణుల ఎంపిక



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఒంగోలులో జరుగుతున్న 14వ అంతర్ జిల్లాల సీనియర్ ఉమెన్ హాకీ పోటీలకు అనకాపల్లి జిల్లా తరుపున 16మందితో కూడిన క్రీడాకారిణులను ఎంపిక చేసినట్లు జిల్లా జెనరల్ సెక్రటరీ కొరారు నరేశ్ బుధవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ,ఎంపికైన క్రీడాకారిణులు పాల్గొన్నారు.

**పంచాంగం**

గురువారం 07-03-2024

శోభకృత్ నామ సంవత్సరము

ఉత్తరాయణం ,శిశిర ఋతువు

మాఘ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. ద్వాదశి రా. 10.14 |
| నక్షత్రం | : ఉత్తరాషాఢ ఉ. 09.48 |
| వర్జ్యం | : ప. 01.34 ల 03.04 |

# పంజాబ్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి తన సర్వీసుకు గుర్తుగా ఇంటిపై ఏర్పాటు చేసుకున్న బస్సు



పంజాబ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన రేషమ్‌సింగ్ తన సర్వీసుకు గుర్తుగా ఇంటి పైకప్పుపై ఏకంగా ఓ బస్సును ఏర్పాటు చేసుకున్నారు. సుమారు రూ.2.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇందులో ఆర్టీసీ బస్సులో ఉన్నట్లుగానే స్టీరింగు, సీట్లు, లైట్లు అన్నీ ఉన్నాయి. "నేను పీఆర్టీసీ టెక్నికల్ విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించా. ఇంటిపై బస్సును ఏర్పాటు చేయాలనేది నా కల. 2018 నుంచే ఈ పని ప్రారంభించా. మధ్యలో కొవిడ్ వల్ల కొంత ఆటంకం కలిగింది. కోలుకున్నాక పని పూర్తిచేశా" అని కంగ్‌సాహెబ్ ప్రాంతానికి చెందిన రేషమ్‌సింగ్ తెలిపారు. విధి నిర్వహణలో తనకు లభించిన జ్ఞాపికలను ఈ బస్సులో అందంగా అలంకరించారు. ఆయనతో కలిసి పనిచేసిన సహోద్యోగుల పేర్లను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ బస్సులో టీవీ కూడా ఉంది. ఎంతో ఇష్టపడి తాను నిర్మించుకున్న ఈ బస్సును వారసులు పరిరక్షిస్తారని రేషమ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి చొరవతో లో వోల్టేజి సమస్యకు చెక్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 84 వ వార్డు కోట్ని వీధిలో నాయి బ్రాహ్మణ వీధిలో చాన్నాళ్లుగా లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొత్త ట్రాన్స్ఫర్ వేయాలని ఎన్నో పర్యాయాలు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన రాలేదని, దీంతో మంత్రి గుడివాడ అమర్నాథ్కు సమస్య విన్నవించుకోగా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి తక్షణం ట్రాన్స్ఫారం వేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం 84వ వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో కోట్ని వీధిలో 100 కే వి కొత్త ట్రాన్స్ఫారం వేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ. ఎన్నో ఏళ్ళు గా ఉన్న సమస్య మంత్రి అమర్నాథ్ సహకారంతో పరిష్కారమైందన్నారు కొత్త ట్రాన్స్ ఫారం ద్వారా ఎండాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా పోతుందని ఆయన మంత్రికి విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసరావు, పివి రాంబాబు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవ గోడ పత్రిక ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ సర్వకామదాంబ సమేత భోగలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 8 వ తేదీ శుక్రవారము నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవానికి సంబంధించిన గోడ పత్రిక మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ముందుగా దేవాలయములో ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు పెరూరి పరమేశ్వర రావు స్వామి వారి వద్ద గోడ పత్రికలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ మరియు వైకాపా స్థానిక ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్,వైకాపా నేతలు మళ్ళ బల్లిబాబు,గొల్లవిల్లి శ్రీనివాస రావు, సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ కేయంనాయుడు,యువజన విభాగం అధ్యక్షులు వేగి త్రినాథ్ , ఉగ్గిన అప్పారావు మరియు ఆలయ ధర్మకర్తలు కొణతాల కృష్ణంరాజు, వాసుపల్లి తాతయ్యలు, కాండ్రే గుల రాము, కొణతాల అప్పాజీ త్రినాథరావు, మెలిపాక దుర్గా ఈశ్వరరావు, సింగంపల్లి రాజేశ్వరి నాగరాజు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 07-03-2024

## తెలుగు దీపికలు

కానూరి లక్ష్మణరావు అంటే ఒక్కరికి కూడా తెలియదుకాని డా.కె. ఎల్ రావు గా జగద్విఖ్యాతులు. కృష్ణాజిల్లా కంకిపాడులో జూలై 15, 1902 జన్మించారు. గ్రామకరణం అయిన తండ్రి గారు 9 వ ఏటనే గతించారు. చిన్నతనంలో బడిలో ఆటలాడుతుండగా దెబ్బ తగిలి ఒక కంటి చూపు పోయింది. ప్రాథమిక విద్య పూర్తి చేసి మద్రాస్ ప్రెసిడెన్సి కాలేజిలో చేరి ఇంటర్ చదివి పాసై ,గిండీ ఇంజనీరింగ్ కాలేజీ లో మొదటి బాచ్ విద్యార్థిగా చేరి ఇంజనీరింగ్ లో మాస్టర్ డిగ్రీ పొందారు.లండన్ వెళ్లి బర్మింగ్ హాం యూనివర్సిటి నుంచి 1939 లో పి.హెచ్ .డి .తీసుకున్నారు.కే సి చాకో మార్గదర్శకం లో ఎంతో పరిశోధన చేశారు. మద్రాస్ యూనివర్సిటి నుంచి మొదటి ఎం.ఎస్ .డిగ్రీ అందుకున్న ఘనత సాధించారు. రంగూన్ బర్మాలలో ప్రొఫెసర్ గా పని చేశారు .

లండన్‌లో కాంక్రీట్ కు సంబంధించిన అంశాలపై తీవ్ర అధ్యయనం ,పరిశోధనలు చేశారు .అమెరికా వెళ్లి సెల్యులర్ ,కాఫర్ శైలీ నిర్మాణం మీద సాధికారత సాధించి ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వానికి సమర్పించారు.మద్రాస్ లో కూవం నదిపై ఉన్న పురాతన ఇనుప బ్రిడ్జి తుప్పు పట్టి కూలిపోయే పరిస్థితి వస్తే ,దాన్ని అలాగే ఉంచి కాంక్రీట్ తో పునర్నిర్మించి దేశాన్నీ ప్రపంచాన్నీ దిగ్భ్రాంతికి గురి చేసిన సమర్థులైన ఇంజనీర్ రావు గారు.అప్పటికి ప్రపంచం లో ఒక్క ఫ్రాన్స్ దేశం లో మాత్రమే కాంక్రీట్ కట్టడాలు నిర్మించేవారు. ఫ్రాన్స్ వెళ్ళకుండానే, ఆ కట్టడాలను చూడకుండానే తన అసాధారణ మేధస్సుతో కాంక్రీట్ వంతెన నిర్మించి ,రైల్వే చీఫ్ ఇంజనీర్ ప్రశంసలు అందుకున్న ప్రతిభాశాలి .ఈ బ్రిడ్జి నిర్మాణం అయ్యాకనే రావు గారు ఫ్రాన్స్ వెళ్లి ,ప్రసిద్ధ ఇంజనీర్ ఫ్రేన్సియనేట్ వద్ద శిక్షణ పొంది తన కౌశల్యానికి మెరుగులు దిద్దుకున్నారు .అక్కడి నుంచి లండన్ వెళ్లి కాంక్రీట్ ఇంజనీరింగ్ సంస్థలో చేరి పరిశోధనలు కొనసాగించారు. లండన్ లో థేమ్స్ నది పై కట్టిన వంతెనను సాకల్యంగా పరిశీలించి తన సృజనాత్మక శక్తితో నూతన పరిశోధనలు చేశారు .

ప్రముఖ ఇంజనీర్ జే.ఏ. సాలేజ్ వద్ద అసిస్టెంట్ గా చేరి వంతెనల నిర్మాణాలకు సలహాలిస్తూ సహాయ మందించారు. ఆంధ్రుల చిరకాల కల శ్రీరామ పాద సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రణాళిక కోసం మద్రాస్ ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ గోవిందరాజు అయ్యంగార్ కలిసి లండన్ ప్రాజెక్ట్ డిజైనింగ్ పై విస్తృత అధ్యయనం చేసి ఒకే ఒక్క ఏడాదిలో డాం డిజైన్ రూపొందించారు.నాగార్జున సాగర్ నిర్మాణం లో రాతికట్టడం నమూనాను అమెరికా డెన్మార్క్ ప్రయోగశాలలకు పంపి,పరిశోధనా ఫలితాలను తెప్పించారు.

విశాఖ ,రంగూన్,మద్రాస్ లలో నీటి పారుదల శాఖ లో పని చేశారు. లండన్ లాఫ్ బోరో ఇంజనీరింగ్ కాలేజి లెక్చరర్ గా చేసారు .మద్రాస్ ప్రభుత్వ డ్యామ్ లను రూపొందించే ఇంజనీర్ గా సేవలందించారు.1962 లో కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ వాటర్ అండ్ పవర్ మంత్రిత్వ శాఖ లో డిజైన్ అండ్ రిసెర్చ్ విభాగ సభ్యుడిగా ఉన్నారు .విద్యుత్ శక్తి సహాయ మంత్రిత్వ శాఖ ఇంజనీర్ గా ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ డిజైన్ గా, చీఫ్ ఇంజనీర్ గా చిరస్మరణీయ సేవలందించారు .1954 లో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్ చీఫ్ ఇంజనీర్ , 1959 లో విద్యుచ్ఛక్తి ,నీటి పారుదల కేంద్ర మండలి అధ్యక్షులుగా ఉన్నారు.

రావుగారి విశేష విజ్ఞతకు సామర్థ్యానికి ఎన్నో విశిష్ట పురస్కారాలు పొందారు. ఇండియన్ నేషనల్ సొసైటీఆఫ్ సాయిల్ మెకానిక్స్ అండ్ ఫౌండేషన్స్ ఇంజనీర్స్ ,ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ,లండన్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ స్ట్రక్చరల్ ఇంజనీర్స్ లండన్ వంటి ప్రఖ్యాత సంస్థలకు అధ్యక్షులుగా చేసిన ప్రతిభ రావు గారిది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ గౌరవాధ్యక్షులు. యునైటెడ్ నేషన్స్ కమిటీ ఆఫ్ నాచురల్ రిసోర్సెస్ కు చైర్మన్.

ప్రపంచంలోనే అతిపొడవైన రాతి కట్టడమైన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ల నిర్మాణ రూప శిల్పి రావు గారు.కృష్ణా, తుంగ భద్ర, పెన్నా ప్రాజెక్ట్ లకు ఎంతో చొరవ చూపిన ద్రష్ట.ఒరిస్సా లోని హీరాకుడ్ డాం నిర్మాణానికి సహకరించారు.

భారత దేశ భారీ స్థాయి జలవిద్యుత్ పథకాలను విస్తృతంగా ప్రభావితం చేసిన మేధావి ఇంజనీర్ సాంకేతిక నైపుణ్యం ఉన్న 'పరిశోధక పరబ్రహ్మ'

డా.రావు గారు. తన అనుభవం పరిశీలన పరిశోధన విస్తృత అధ్యయనాలతో 300 కు పైగా పరిశోధనా పత్రాలను పరమ ప్రామాణికంగా రాశారు.రీ ఇన్ ఫోర్స్ డ్ కాంక్రీట్ పై రావు గారు రాసిన గ్రంథం ఉత్తమోత్తమ ప్రామాణిక గ్రంథంగా ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. ఈ గ్రంథం అనేక దేశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులకు, పరిశోధకులకు పాఠ్య గ్రంథంగా ఉంది .'జర్నల్ ఆఫ్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇంజనీర్స్' లో రావు గారు రాసిన ప్రామాణిక వ్యాసాలకు రాష్ట్రపతి చేతులమీదుగా మూడు సార్లు బంగారు పతకం పొందారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం 1960 లో, రూర్కీ యూని వర్సిటి ,జవహర్ లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ లు రావు గారి అశేష ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డాక్టరేట్ లు అందించి సన్మానించాయి. 1963లో కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్ 'పురస్కారంతో గౌరవించింది.

మొదటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్న కె.ఎల్ .రావు గారు 1961 లో రాజకీయాలలో చేరి విజయవాడ పార్లమెంట్ కు మూడు సార్లు ఎన్నికయ్యారు.ప్రధాని నెహ్రూ మంత్రి వర్గం లో

1963 జులై 20 నుంచి పదేళ్ళపాటు 1973 వరకు కేంద్ర నీటిపారుదల జలవిద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నారు. తర్వాత లాల్ బహదూర్ శాస్త్రి , ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా ఇదే శాఖామాత్యులుగా ఉన్నారు .ఆయన పదవీ కాలం లో ఆంధ్రరాష్ట్ర అభ్యుదయంకోసం ఎంతో కృషి చేశారు .విజయవాడ లో 'గాంధీహిల్'ఆవిర్భావానికి,అక్కడ సైన్స్ మ్యూజియం,కృత్రిమ వాటర్ ఫాల్స్ ఏర్పాటుకు రావు గారే ముఖ్య కారకులు.కాని అక్కడ ఆయన పేరు ఎక్కడా కనిపించదు. కనకదుర్గ గుడి ఘాట్ రోడ్ నిర్మాణానికి సలహాలిచ్చారు. బుడమేరు వరదల నుండి కాపాడటానికి, వంతెన నిర్మాణానికి ఆయన ఇచ్చిన సలహాలు వరదల్లో కొట్టుకు పోయాయి .భవానీపురం లో అండర్ టన్నెల్ రూప శిల్పి ఆయనే. 2006 లోగుంటూరు జిల్లా బెల్లంకొండ వద్ద నిర్మించిన పులిచింతల ప్రాజెక్ట్ కు'డా .కె.ఎల్.రావు సాగర్ ప్రాజెక్ట్' గా నామకరణం చేసి రావు గారిని చిరస్మరణీయం చేసింది ప్రభుత్వం.

నిర్మాణాలే కాదు జాతి పునర్నిర్మాణానికి

డా. రావు గారు చేసిన సేవలు చిరస్మరణీయమైనవి.

నిష్కళంక ప్రజాసేవకులుగా, జాతి నిర్మాతగా

కె. ఎల్. రావు గారు నైతిక విలువలకోసం అహర్నిశలు కృషి చేశారు .ఖద్దరు పాంటు షర్ట్ లనే ఎప్పుడూ ధరించే రావు 'ఖద్దర్ ఇంజనీర్' గా పిలువబడినారు.అపర భగీరథుడు డా. కె .ఎల్. రావు గారు మే 18, 1986 న 84 వ ఏట మరణించారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. WAT-TRD-89-23-24, తేదీ. 26.02.2024
పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్‌లో KK లైను నందు టన్నెల్స్ కాంటిలివర్లు మోడిఫైయింగ్ మరియు టన్నెల్స్ ఎర్తింగ్ ద్వారా టన్నెల్స్ లోపల OHE రిలయబిలిటీని మెరుగుపరచుట.
టెండరు విలువ: ₹ 1,33,91,932.45.
బయానా: ₹ 2,17,000/-. పని పూర్తి చేయు కాలం: 11 నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 19.03.2024న 1500 గంటలు
పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), వాల్తేరు
PR-1151/O/23-24

## జీవీఎంసీ 5వ జోన్ లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 5వ జోన్ (జ్ఞానపురం) పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా వున్న దుఖాణాలు, వాణిజ్య సముదాయాలు, కళ్యాణ మండపం, రోడ్డు ప్రక్క మార్కెట్ల కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

పైన తెలుపబడిన 40 నుండి 63 వార్డులు గల వాణిజ్య సముదాయాలలో దుఖాణాలకు, కళ్యాణ మండపమునకు 3 సంవత్సరాల కాలపరిమితి, రోడ్డు ప్రక్క మార్కెట్లుకు 1 సంవత్సరము కాలపరిమితికి మార్చి12, 2024 ఉదయం 11 గంటలకు జీవీఎంసీ 5వ జోనల్ కార్యాలయం (జ్ఞానాపురం) నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## మీ కంటెంట్ సృష్టి అవసరాల కోసం సరైన సాంకేతిక సాధనాలను ఎంచుకోవడానికి వెస్టర్న్ డిజిటల్ గైడ్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటీవలి అధ్యయనాలు భారతదేశంలో కంటెంట్ సృష్టికర్తల సంఖ్యలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తున్నాయి. 2022లో 80 మిలియన్ల క్రియేటర్‌ల నుండి 2023 నాటికి 100 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేసింది. అధిక కంటెంట్‌తో సామాజికంగా ముంచెత్తుతోంది నేడు మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, తనకంటూ ఒక సముచిత స్థానాన్ని కనుగొనడం చాలా సవాలుగా మారింది. కంటెంట్ సృష్టికర్తలు నిరంతరం ప్రత్యేకమైన మరియు తాజా కంటెంట్‌ని సృష్టించాలి మరియు ఫలితంగా, వారు తమ సృజనాత్మక ప్రయాణాలను ప్రారంభించినప్పుడు తరచుగా భారీ మొత్తంలో డేటాను నిర్వహిస్తారు. సరైన సాంకేతిక సాధనాల ఎంపిక వారి ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది మరియు ఈ చిట్కాలు మరియు ఉపాయాలు PC పనితీరును అప్‌గ్రేడ్ చేయడానికి తెలివైన మార్గాలను అందిస్తాయి.

SSDలు (సాలిడ్ స్టేట్ డ్రైవ్‌లు) పెద్ద ఫైల్‌లను త్వరగా యాక్సెస్ చేయగలవు, ఫలితంగా మీరు పని చేస్తున్నా లేదా కంటెంట్ స్ట్రీమింగ్ చేసినా త్వరగా బూట్ సమయాలు మరియు పనితీరును పొందవచ్చు. వీడియో ఎడిటర్‌ల కోసం, ముడి డేటా మరియు హెవీ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌తో పని చేస్తున్నప్పుడు సమయం విలువైనది. WD బ్లూ SN580 NVMe™ SSDని ఉపయోగించడాన్ని పరిగణించండి, ఇది శీఘ్ర వేగం మరియు ఉదారంగా 2TB వరకు నిల్వ సామర్థ్యానికి ప్రసిద్ధి చెందింది. వేగంతో 4,150 MB/s**1TB మరియు 2TB మోడల్‌లు మాత్రమే) మరియు nCache™ 4.0 టెక్నాలజీని పొందుపరచడం ద్వారా, వేగవంతమైన ఫైల్ కాపీలు ఒక బ్రీజ్, మరియు మీరు డేటా-ఇంటెన్సివ్ అప్లికేషన్‌లతో కూడా అతుకులు లేని పనితీరును అనుభవిస్తారు. ఇది మెరుగైన అప్లికేషన్ ప్రతిస్పందన మరియు నిరంతర ఉత్పాదకత కోసం పొడిగించిన బ్యాటరీ జీవితకాలంతో మీ సృజనాత్మక వర్క్‌ఫ్లోలను మెరుగుపరుస్తుంది.

పరిగణించవలసిన మరొక ఎంపిక ఏమిటంటే - పెద్ద ఫైల్‌లు, బ్యాకప్‌లు మరియు మల్టీమీడియా కంటెంట్‌ను నిల్వ చేయడానికి అవసరమైన అదనపు నిల్వ సామర్థ్యాన్ని అందించే బాహ్య డ్రైవ్‌లు. అటువంటి ఎంపికలలో ఒకటి SanDisk Professional® G-DRIVE® ఎంటర్‌ప్రైజ్-క్లాస్ హార్డ్ డ్రైవ్ కావచ్చు,

## పంట నష్టానికి సీజన్ ముగిసేలోగానే పరిహారం



విజయనగరం: గత ఏడాది డిసెంబర్ లో సంభవించిన మిచాంగ్ తుఫాన్ పంట నష్టం క్రింద పరిహారం అందించడం లో భాగంగా రైతులకు ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ కే. కార్తీక్, డి.సి.ఎం.ఎస్. ఛైర్పర్సన్ డా. అవనాపు భావన, జిల్లా వ్యవసయాధికారి తారక రామా రావు , రైతులు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు.

జిల్లాలో 2023 మిచంగ్ తుఫాన్ కు 297.77 హెక్టార్ల విస్తీర్ణం లో పంట నష్టం జరిగింది. ఇందుకు గాను ఇన్పుట్ సబ్సిడీ క్రింద జిల్లాలో 1059 మంది రైతులకు 50.62 లక్షల పెట్టుబడి రాయితీ ని బుధవారం రైతుల ఖాతాలలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేసారు.

2019 -20 నుండి 2023-2024 వరకు ఐదేళ్ళలో 15,349 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద 543.49 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించింది.

## ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఏపీలో విద్యాహక్కు చట్టం కింద రానున్న 2024-25 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా గల 90000 ల ఖాళీలకు మార్చి 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు ఎమ్ ఈ ఓ 1 వై.మీనాక్షి తెలిపారు. దానికి గానూ ఈ నెల 25లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని బుధవారం నాడు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. యలమంచిలి పట్టణం, మండల వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు విద్యాహక్కు చట్టం కింద వివరాలు నమోదు చేసుకున్నాయి. వీటిల్లో 25శాతం సీట్లకు ప్రభుత్వం పూర్తి ఉచితంగా ప్రవేశాలు కల్పిస్తారు.


**ఉచిత ప్రవేశాలకు కావాల్సిన అర్హతలు**

విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ప్రభుత్వం ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ (ఐబీ/సీబీఎస్ఈ/ ఐసీఎస్ఈ/ స్టేట్ సిలబస్) పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద పిల్లలకు కేటాయిస్తుంది. చదువుపై ఆసక్తి ఉన్నప్పటికీ ప్రతికూల పరిస్థితుల వల్ల సాధ్యంకాని అనాథలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల పిల్లలు ఈ ప్రవేశాలకు అర్హులు. అర్హులైన విద్యార్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో కానీ, 04045208001 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలి. స్టేట్ సిలబస్ పాఠశాలలో 1వ తరగతిలో చేరడానికి జూన్ 1 నాటికి విద్యార్థికి 5 సంవత్సరాలు నిండి ఉండాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20లక్షలు, పట్టణాల్లో 1.44 లక్షలు ఉండాలి.

**ఏప్రిల్ 1 న మొదటి విడత ఫలితాలు**

ఏప్రిల్ 1న మొదటి విడత ఫలితాలు వెల్లడించనున్నారు. ఏప్రిల్ 15న రెండో విడత ఫలితాలు ప్రకటించనున్నారు. మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలు కల్పించనున్నారు. ఎంపికైన పిల్లలకు ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితుల పిల్లలు, దివ్యాంగులకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీన వర్గాల పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్ ఈ ఓ 1 మీనాక్షి కోరారు.

## మెగా జాబ్‌మేళాకు 444 మంది హాజరు




విజయనగరం: జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్ కళాశాలలో బుధవారం జరిగిన మెగా జాబ్ మేళాలో సుమారు 444 మంది అభ్యర్థులు హాజరయ్యారు. డాక్టర్ రెడ్డీస్‌లో ట్రైనీ అప్రంటీస్ (90), భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూసిన్ లిమిటెడ్‌లో లోన్ ఆఫీసర్ (150), శ్రీరక్షిత బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో టెలీకాలర్స్(20), డెక్కన్ ఫైన్ కెమికల్స్‌లో ట్రైనీ కెమిస్ట్, అపరేషన్స్, మెయింటనెన్స్, ప్రొడక్షన్ ఎఎన్ఎఫ్‌డి ( 150), హెట్రో ల్యాబ్స్ లిమిటెడ్‌లో ప్రొడక్షన్, క్యూసి, క్యూఏ, ఆర్అండ్‌డి టిఎస్‌డి, ఐపిక్యూఏ(130), టీంలీస్ (ఎస్‌బిఐ కార్డ్స్)లో బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎక్జిక్యూటర్(150), ముత్తూట్ ఫైనాన్స్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్, ఇంటర్న్(150), ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్‌లిమిటెడ్‌లో రిలేషన్‌షిప్ ఆఫీసర్(50), బ్రాంచ్ మేనేజర్ (20) తదితర ఉద్యోగాల భర్తీ కోసం ఈ జాబ్ మేళాను నిర్వహించారు. మేళాకు హాజరైన వారిలో 153 మందిని తదుపరి పరీక్షలకు ఎంపిక చేశారు. జిల్లా ఉపాధి కల్పనాధికారిణి డి.అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాలో ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌లు లక్ష్మీదుర్గ, మణికంఠ, బి.జయరామ్, నూరాన్వర్, జి.నానేశ్వర్, కె.సురేష్, టి.పవన్, శివశంకర్, ప్రొఫెషన్ ఎం.యశ్వంత్, ఉపాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం



ఆళ్లగడ్డ: నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద హైవేపై లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతిచెందారు. వీరిలో నవ దంపతులు ఉన్నారు. మృతులను హైదరాబాద్ వాసులుగా గుర్తించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగివస్తుండగా నల్లగట్ల హైవేపై నెమ్మదిగా వెళుతున్న లారీని వెనుకనుంచి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో రవీందర్‌తో పాటు అతడి భార్య లక్ష్మి, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్‌కిరణ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.

గత నెల 29న బాల కిరణ్‌కు కావ్యతో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈనెల 3న శామీర్‌పేటలో ఘనంగా రిసెప్షన్ పూర్తి చేశారు. 4న నూతన దంపతులను తీసుకుని వెంకన్న దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది.


## పాడేరు అసెంబ్లీ బీజేపీ టిక్కెట్ రేసులో ముందంజలో సల్లా రామకృష్ణ




బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తో సల్లా రామకృష్ణ ఫైల్ ఫోటో

పాడేరు, (విశాఖ సమాచారమ్): రాబోయే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి గా అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ బీజేపీ అధిష్టానం పేరు పరిశీలనలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం, బీజేపీ అధిష్టానం పాడేరు అసెంబ్లీ లో సామాజిక వర్గాల భలా బలాలు భేరీజు వేసుకొని సల్లా రామకృష్ణ భగత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన టిక్కెట్ ఇస్తే వైకాపా అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రరావు పై గట్టి పోటీ ఉండేలా అధిష్టానం ఆలోచన లో పడినట్టు తెలుస్తుంది,పొత్తులో భాగంగా పాడేరు అసెంబ్లీ సీటు బీజేపీ కి కేటాయింపు చేయాలని అధిష్టానం కొరనుంది,సల్లా రామకృష్ణ బిజెపి లో అన్నివర్గాల ను కలుపుకుని వెళ్లే వ్యక్తి గా బీజేపీ లో మంచి వ్యక్తి గా గుర్తింపు తెచ్చుకున్నారు,స్వర్గీయ లోకుల గాంధీ అనుచరుడుగా రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ ఆశీస్సులు ఉన్నట్టు తెలుస్తోంది, ఆంధ్రప్రదేశ్ లో అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తో వర్చువల్ విధానంలో స్వయంగా మాట్లాడారు సల్లా రామకృష్ణ ,నమో యాప్ లో కూడా ఆయన మార్కుల లో ఉన్నత స్థానంలో బీజేపీ అధిష్టానం ఇవన్నీ గుర్తించి టిక్కెట్ వచ్చే అవకాశం ఉంది,సల్లా రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానని బీజేపీ బలోపేతం చేయడానికి తాను కృషి చేస్తానని బీజేపీ అధిష్టానం నన్ను గుర్తించి టిక్కెట్ కేటాయింపు చెయ్యాలని కోరారు.

## మధురవాడలో నగరాల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం మధురవాడ లో నగరాల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగినది ఈ కార్యక్రమానికి నగరాలు ఆడపడుచు విజయవాడ మహానగర పాలక సంస్థ మేయర్ రాయని భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ ఆత్మీయ సమావేశంలో తగరపువలస నగరాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్ హెచ్చరిక సంకేతాలు..



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఇటీవలి అధ్యయనాలు కూడా ఈ బ్రెయిన్ ట్యూమర్ పిల్లలు మరియు యుక్తవయస్సులో ఎక్కువగా కనిపిస్తుందని తేలింది.

గత 5 సంవత్సరాలలో బ్రెయిన్ ట్యూమర్ కేసులు 0.5 నుండి 0.7 శాతం పెరిగాయి. ఈ బ్రెయిన్ ట్యూమర్ వృద్ధులలో తక్కువగానూ, యుక్తవయస్సులో ఉన్నవారిలో ఎక్కువగానూ ఉంటుందని కూడా కనుగొనబడింది.

ఈ బ్రెయిన్ ట్యూమర్ లక్షణాల గురించి చాలా మందికి ఇప్పటికీ ఖచ్చితంగా తెలియదు. ఈ అవగాహన లేకపోవడం వల్ల, మెదడు కణితులను అధునాతన దశల్లో గుర్తించవచ్చు మరియు కొన్నిసార్లు మరణానికి దారి తీస్తుంది. కాబట్టి బ్రెయిన్ ట్యూమర్ వల్ల మరణాన్ని నివారించడానికి, ప్రతి ఒక్కరూ దాని ముందస్తు హెచ్చరిక సంకేతాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి?**

మెనింగియోమాస్ మెదడులోని కణాల అసాధారణ పెరుగుదల వల్ల ఏర్పడే కణితులను సూచిస్తాయి. ఈ కణితులు ప్రాణాంతక క్యాన్సర్ కణితులు లేదా నిరపాయమైన కణితులు కావచ్చు. అయితే ఏ రకమైన బ్రెయిన్ ట్యూమర్ అయినా ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు.

ఎందుకంటే మెదడు చుట్టూ ఉన్న పుర్రె చాలా గట్టిగా ఉంటుంది మరియు ఈ ప్రాంతం కూడా పరిమితం చేయబడిన ప్రాంతం. ఈ ప్రాంతంలో కణాల ఏదైనా అసాధారణ పెరుగుదల మెదడులో సమస్యలను కలిగిస్తుంది. మరియు మెదడులో కణితులు పెరిగినప్పుడు, అది చాలా ఒత్తిడిని కలిగిస్తుంది మరియు మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది మరియు ఒక సమయంలో అది ప్రాణాంతకం కావచ్చు.

ఈ బ్రెయిన్ ట్యూమర్‌లను ముందుగానే గుర్తించి చికిత్స అందించినట్లయితే, వాటిని సులభంగా తొలగించి ప్రాణాపాయం కలిగించవచ్చు. మెదడు కణితుల యొక్క లక్షణాలు కణితి యొక్క స్థానం మరియు పరిమాణంపై ఆధారపడి ఉంటాయి. ఇప్పుడు బ్రెయిన్ ట్యూమర్‌ల యొక్క కొన్ని ముందస్తు హెచ్చరిక సంకేతాలను చూద్దాం.

**తలనొప్పి:** మెదడు కణితుల యొక్క అత్యంత సాధారణ లక్షణం తలనొప్పి. మరియు ఈ తలనొప్పులు తరచుగా, తీవ్రంగా మరియు నిరంతరంగా ఉంటాయి. ఈ రోజుల్లో తలనొప్పి అనేది చాలా సాధారణ సమస్య, చాలా మంది వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ మెదడు కణితితో తలనొప్పి ఉదయం మేల్కొన్నప్పుడు మరియు నిద్రలో అధ్వాన్నంగా ఉంటుంది. ఇది దగ్గు, తుమ్ము లేదా వ్యాయామం చేసేటప్పుడు కూడా అధ్వాన్నంగా ఉంటుంది.

**దృష్టిలో ఆకస్మిక మార్పు:** మీరు దృష్టిలో ఆకస్మిక మార్పును గమనించారా? అంటే మీ దృష్టి కొంచెం అస్పష్టంగా ఉందా లేదా చిత్రాలను రెండుగా చూసినట్లుగా ఉందా? అలా అయితే, మీకు బ్రెయిన్ ట్యూమర్ ఉండవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొన్ని మెదడు కణితులు దృష్టి సమస్యలను కలిగిస్తాయి లేదా దృష్టిని కోల్పోవచ్చు. కాబట్టి ఈ గుర్తుతో కూడా జాగ్రత్తగా ఉండండి.

**వికారం మరియు వాంతులు:** వికారం, వాంతులు మొదలైనవి అనేక కారణాల వల్ల ఒక వ్యక్తికి సంభవించవచ్చు. అయితే, అరుదైన సందర్భాల్లో, రెండూ కూడా మెదడులోని కణితుల ఒత్తిడి వల్ల సంభవించవచ్చు. కాబట్టి ఎవరైనా తలనొప్పితో పాటు ఈ రెండు లక్షణాలను తరచుగా అనుభవిస్తే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చెక్ చేయించుకోవడం మంచిది.

**మూర్ఛలు:** మెదడులో కణితులు పెరిగినప్పుడు, అవి సాధారణ మెదడు పనితీరుకు అంతరాయం కలిగిస్తాయి మరియు మూర్ఛలకు దారితీస్తాయి. ఒక వ్యక్తికి వివిధ కారణాల వల్ల మూర్ఛలు వచ్చినప్పటికీ, యువకులలో IPT తరచుగా ఉంటే, న్యూరోలాజిక్ పరీక్షను నిర్వహించాలి, అలాగే మెదడు స్కాన్ చేయాలి.

**బలహీనత లేదా తిమ్మిరి:** మెదడులో అభివృద్ధి చెందే అసాధారణ కణితులు మోటార్ న్యూరాన్ మార్గాలను ప్రభావితం చేస్తాయి. దీని వల్ల శరీరంలోని కొన్ని భాగాలు బలహీనంగా మారతాయి మరియు కొన్నిసార్లు తిమ్మిరి చెందుతాయి. కాబట్టి మీరు తరచుగా మీ శరీరంలోని కొన్ని భాగాలలో తిమ్మిరిని అనుభవిస్తే, వెంటనే మీ వైద్యుడికి తెలియజేయండి.

# సిల్కీ మృదువైన పొడవాటి జుట్టు కావాలా?



మీరు సిల్కీ మృదువైన మరియు మెరిసే జుట్టు కోసం చూస్తున్నట్లయితే, మీరు టీ లేదా టీతో మీ జుట్టును కడగడం వంటి ఇంటి నివారణను అనుసరించవచ్చు. ఇది అంతగా ప్రసిద్ధి చెందింది కానీ పెరుగుతున్న ప్రజాదరణ పొందింది.

ఈ పురాతన అభ్యాసం జుట్టు రాలడాన్ని అరికట్టడానికి సహజమైన మరియు సంపూర్ణమైన విధానం. ఈ కథనంలో, ఆరోగ్యకరమైన, దృఢమైన జుట్టు కోసం టీ-ఇన్ఫ్యూజ్డ్ వాటర్‌ను ఉపయోగించడం వెనుక ఉన్న ప్రయోజనాలు మరియు పద్ధతుల గురించి తెలుసుకుందాం.

**టీలో పోషకాలు:** టీ, బ్లాక్ టీ అయినా, గ్రీన్ టీ అయినా లేదా హెర్బల్ టీ అయినా, లెక్కలేనన్ని జీవరసాయన సమ్మేళనాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ జుట్టు పెరగడానికి చాలా సహాయపడతాయి.

పాలీఫెనాల్స్ మరియు కాటెచిన్స్ వంటి ఈ సమ్మేళనాలు ఆక్సీకరణ ఒత్తిడి మరియు వాపుతో పోరాడే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి. ఈ రెండూ జుట్టు రాలడానికి దోహదం చేస్తాయి. అదనంగా, టీ విటమిన్లు మరియు విటమిన్ ఇ మరియు ఐరన్ వంటి ఖనిజాల మూలం. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిర్వహించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

**జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తుంది:** వివిధ రకాల టీలలోని కెఫిన్ జుట్టు కుదుళ్లను ఉత్తేజపరిచేందుకు మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి లింక్ చేయబడింది. జుట్టు రాలడంతో సంబంధం ఉన్న డైహైడ్రోటెస్టోస్టెరాన్ హార్మోన్ ప్రభావాలను కెఫీన్ ప్రతిఘటిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

సమయోచితంగా వర్తించినప్పుడు, టీ ఇన్ఫ్యూజ్డ్ వాటర్ లాగా, కెఫీన్ తలపైకి చొచ్చుకొనిపోయి రక్త ప్రవాహాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది నిద్రాణమైన జుట్టు కుదుళ్లను మేల్కొల్పుతుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**డైహైడ్రోటెస్టోస్టెరాన్ దిగ్బంధనం:** గ్రీన్ టీ వంటి కొన్ని టీలు, జుట్టు రాలడానికి ఒక సాధారణ కారణమైన ఆండ్రోజెనెటిక్ అలోపేసియాతో సంబంధం ఉన్న డైహైడ్రోటెస్టోస్టిరాన్ ఉత్పత్తిని నిరోధించగల సమ్మేళనాలను కలిగి ఉంటాయి.

మీ జుట్టు సంరక్షణ దినచర్యకు టీ నీటిని జోడించడం ద్వారా, మీరు హెయిర్ ఫోలికల్స్‌పై DHT ప్రభావాలను తగ్గించవచ్చు. ఇది కాలక్రమేణా జుట్టు నష్టం తగ్గింపుకు దోహదం చేస్తుంది.

**జుట్టు తంతువులను బలోపేతం చేయడం:** టీ వాటర్ జుట్టు తంతువులపై కండిషనింగ్ ప్రభావాన్ని చూపుతుందని నమ్ముతారు. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. టీలోని టానిన్లు జుట్టుపై రక్షిత పూతను ఏర్పరుస్తాయి, దాని బలాన్ని మెరుగుపరుస్తాయి మరియు నష్టాన్ని తగ్గిస్తాయి.

జుట్టును కడుక్కోవడానికి టీ-ఇన్ఫ్యూజ్డ్ నీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల విరిగిపోయే అవకాశం ఉన్న మృదువైన, తక్కువ పెళుసుగా ఉండే తంతువులు ఏర్పడతాయి.

**స్కాల్ప్ వాపును తగ్గిస్తుంది:** టీ వాటర్‌లోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కాల్ప్‌ను ఉపశమనం చేస్తాయి మరియు జుట్టు రాలడానికి దోహదపడే అంతర్లీన సమస్యలను పరిష్కరిస్తాయి. చుండ్రు మరియు స్కాల్ప్ ఇన్ఫ్లమేషన్ వంటి పరిస్థితులు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను నిరోధిస్తాయి.

టీలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఓదార్పు లక్షణాలు సమతుల్య మరియు ఆరోగ్యకరమైన స్కాల్ప్ వాతావరణాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. జుట్టు పెరుగుదలకు సరైన పరిస్థితులను మెరుగుపరుస్తుంది.

**మీ జుట్టు సంరక్షణ దినచర్యలో టీ నీటిని ఎలా చేర్చుకోవాలి?**

**బ్రూయింగ్ టీ:** మీకు ఇష్టమైన టీని తయారు చేయడం ద్వారా ప్రారంభించండి. బ్లాక్ టీ, గ్రీన్ టీ మరియు చమోమిలే లేదా రేగుట వంటి హెర్బల్ టీలు ప్రముఖ ఎంపికలు.

**టీని చల్లబరచడం:** బ్రూ చేసిన టీని గది ఉష్ణోగ్రతకు చల్లబరచడానికి అనుమతించండి. మీ జుట్టుకు లేదా తలకు నష్టం జరగకుండా ఉండటానికి వేడి టీని ఉపయోగించడం మానుకోండి.

**హెయిర్ రిన్స్:** మీ జుట్టును షాంపూతో తలస్నానం చేసిన తర్వాత, చివరిగా టీ నీళ్లతో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. దీన్ని మీ స్కాల్ప్‌కి సున్నితంగా మసాజ్ చేయండి మరియు చల్లటి నీటితో శుభ్రంగా కడిగే ముందు కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి.

# ఎండకాలంలో వడదెబ్బ తగలకుండా రాగి గంజి లేదా రాగి జావ తాగాల్సిందే..!



శరీరం అనేక రుగ్మతలకు గురవుతుంది. ఎండలో చల్లగా ఉండేందుకు శీతల పానీయాలు తాగడం వల్ల మీ ఆరోగ్యం మరింత దెబ్బతింటుంది. అందుచేత శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడానికి రాగులతో చేసిన ఆహారాన్ని వేసవికి ప్రత్యేకంగా తయారుచేస్తారు. ముఖ్యంగా వేసవిలో రాగి గంజి లేదా రాగి అంబలి తయారు చేసి ప్రతిరోజూ తాగితే ఆరోగ్యానికి మంచిది.

ఎందుకంటే ఇందులో పోషకాలు అధికంగా ఉంటాయి. రాగి అంబలిని వేసవిలో తాగడం వల్ల కేవలం శరీరాన్ని చల్లగా ఉంచడం మాత్రమే కాదు, బరువు కూడా తగ్గిస్తుంది. ఇంకా రాగి గంజి వేసవిలో తగిలే వడదెబ్బకు సరైన మందు. మరి ఆలస్యం చేయకుండా ఈ రాగి జావ లేదా రాగి అంబలిని ఎలా చేస్తారో తెలుసుకోండి? ఇక్కడ చాలా సులభంగా ఒక సాధారణ పద్ధతి ఉంది.

**కావాల్సిన పదార్థాలు:** రాగి పిండి - 4 టేబుల్ స్పూన్లు, జీలకర్ర పొడి - 1/2 tsp, పెరుగు లేదా మజ్జిగ - 1 కప్పు, నీరు - 2 నుండి 3 గ్లాసులు, ఉప్పు - రుచి ప్రకారం.

**తయారు చేసే విధానం:**

ఒక గిన్నెలో రాగి పిండి వేసి అందులో 1/2 కప్పు నీళ్లు పోసి బాగా కలపాలి, తర్వాత మిగిలిన నీటిని వేసి కలపాలి.

తర్వాత స్టవ్ మీద గిన్నె పెట్టి రాగుల పిండి మిశ్రమాన్ని ఉంచి 3 నిమిషాలు వేడి చేసి ఉండలు లేకుండా గరిటెతో తిప్పుతూ మీడియం మంట మీద ఉడికించాలి.

గంజి చిక్కబడేటప్పుడు అందులో ఉప్పు, జీలకర్ర పొడి వేసి కలిపి స్టవ్ మీద నుంచి దించి చల్లారనివ్వాలి.

గంజి పూర్తిగా చల్లారిన తర్వాత పెరుగు లేదా మజ్జిగ వేసి కలిపితే రాగి అంబలి రుచికి సిద్ధంగా ఉంటుంది. మీకు కావాలంటే, మీరు అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలను జోడించవచ్చు.

**రాగి అంబలి తాగడం వల్ల పొందే లాభాలు:**

రాగుల్లో ఉండే ఫైబర్, ఐరన్, క్యాల్షియం, ఐయోడిన్ మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. దాంతో రాగి అంబలి తాగడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. ముఖ్యంగా వేసవి కాలంలో శరీరంలో వేడి తగ్గించి, చలువ చేస్తుంది.

రాగి గంజిలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల దీన్ని తాగినప్పుడు ఎక్కువ సేపు ఆకలి కాకుండా ఉంటుంది. దాంతో ఇతర చిరుతిండ్ల మీద మనస్సు పోదు. అందువల్ల సులభంగా బరువు తగ్గుతారు.

రాగి గంజి తాగడం వల్ల బిపి, షుగర్ కంట్రోల్ అవుతాయి.

రాగి గంజి తాగడం వల్ల పురుషుల్లో వీర్యకణాలు పెరుగుతాయి.

వేసవిలో రాగి గంజి రెగ్యులర్ గా ఉదయం అల్పాహారానికి బదులుగా దీన్ని తాగితే శరీరం డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉంటుంది.

# ఈ పప్పు రోజుకు గుప్పెడు తింటే చాలు..!



జీడిపప్పులో ఆరోగ్యాన్ని కాపాడే మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, జింక్, పొటాషియం, సెలీనియం వంటి ఖనిజాలు ఉంటాయి. జీడిపప్పులో కొలెస్ట్రాల్ స్థాయి చాలా తక్కువగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చాలా పవర్ ఫుల్ గా ఉండటం వల్ల గుండె జబ్బుల నుండి దూరంగా ఉంచుతుంది.

జీడిపప్పులో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన ఆహారపు కొవ్వులకు మంచి మూలం. ఈ కొవ్వు LDL కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది.

జీడిపప్పులో ఉండే ఒలిక్ యాసిడ్ గుండె జబ్బుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించడంలో సహాయపడుతుంది. జీడిపప్పు అసంతృప్త కొవ్వు HDL కొలెస్ట్రాల్ అంటే మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. అదే సమయంలో, ట్రైగ్లిజరైడ్ స్థాయిని మరియు రక్తపోటును తగ్గించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది.

జీడిపప్పులో సమృద్ధిగా లభించే రాగి చాలా మేలు చేస్తుంది. ఇది ఇనుము జీవక్రియలో సహాయపడుతుంది, ఇది క్రమరహిత హృదయ స్పందనను నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే విటమిన్ ఇ ధమనులలో ఫలకం ఉత్పత్తిని నిరోధించి రక్తప్రసరణను తగ్గిస్తుంది. జీడిపప్పులో ఉండే పోషక పీచు కొలెస్ట్రాల్ స్థాయిని, రక్తపోటును, వాపును తగ్గిస్తుంది. అదే సమయంలో, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

జీడిపప్పులో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు హార్ట్‌బీట్‌ని మెయింటెయిన్ చేసి, అసాధారణంగా మారకుండా నివారిస్తాయి. ఎల్-అర్జినైన్ అనేది జీడిపప్పులో ఉండే సమ్మేళనం, ఇది రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అనాకార్డిక్ యాసిడ్ ప్రయోజనాల మేరకు రోజుకు కనీసం 20 గ్రాముల వరకు జీడిపప్పు తినొచ్చునని చెబుతున్నారు.

# ఈ పండ్లు తిన్న వెంటనే మంచినీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా?



పండ్లు శరీరానికి శక్తిని, పోషకాలను అందిస్తాయి. కానీ కొన్ని పండ్లను తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అలాంటి పండ్లు ఏమిటో తెలుసుకుందాము.

అరటిపండులో మాంగనీస్, గ్లూకోజ్ పోషకాలు ఉంటాయి కనుక దాన్ని తిన్న వెంటనే నీళ్లు తాగకూడదు.

పుచ్చకాయ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తుతాయి.

మామిడిపండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడుతుంది.


బొప్పాయి తిన్న తర్వాత నీళ్లు తాగడం వల్ల డయేరియా వచ్చే అవకాశం ఉంది.

పైనాపిల్ తిన్న తర్వాత నీళ్లు తాగితే అందులోని బ్రోమెలైన్ అనే ఎంజైమ్ వల్ల కడుపులో సమస్యలు వస్తాయి.

నారింజ, నిమ్మకాయలు అధిక ఆమ్లతను కలిగి ఉంటాయి కాబట్టి, వాటిని తిన్న వెంటనే నీరు త్రాగితే ఛాతీలో చికాకు కలిగిస్తుంది.

యాపిల్‌లో ఉండే పెక్టిన్ అనే పదార్థం వెంటనే నీళ్లు తాగడం వల్ల పొట్ట మందగిస్తుంది.

# బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవాలా..!



ప్రస్తుతం ఇప్పుడు చాలా మందిని వేధిస్తున్న సమస్యల్లో హైబీపీ కూడా ఒకటి. తినే ఆహారపు అలవాట్లు, మారిన జీవన విధానం కారణంగా చాలా మంది బీపీ బారిన పడుతున్నారు. జీవితంలో ఒక్కసారి బీపీ వచ్చిందంటే.. మళ్లీ తగ్గడం చాలా కష్టం. ఉన్నంత కాలం కంట్రోల్ చేసుకోవడమే. హైబీపీ కారణంగా గుండె, మూత్ర పిండాలు, లివర్, మెదుడు వంటి శరీర భాగాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. బీపీని స్లో పాయిజన్ అని వైద్యులు చెబుతూ ఉంటారు. బీపీ వస్తున్నట్టు కూడా శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కాబట్టి ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు తినే ఆహార పదార్థాలతోనే మీరు బీపీనీ అదుపు చేసుకోవాలి.

**మసాలా ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి:**

బీపీ ఉన్నవాళ్లు గుర్తించుకోవాల్సిన ముఖ్య విషయం ఏంటంటే.. మసాలాలు ఉన్న ఆహారాలు అస్సలు తినడకూడదు. ఇవి తినడం వల్ల బీపీ ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. అంతే కాకుండా గుండెల్లో మంటతో పాటు హార్ట్ ప్రాబ్లమ్స్ కూడా రావచ్చు. ఆ తర్వాత కంట్రోల్ చేయడం చాలా కష్టం.

**ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలి:**

బీపీ ఉన్నవాళ్లు మీ ఆహారంలో ఆకు కూరల్ని ఎక్కువగా తీసుకోవాలి. దీని వల్ల బీపీ అనేది కంట్రోల్ అవుతుంది. రక్త పోటును అదుపు చేయడంలో ఆకు కూరలు చక్కగా పని చేస్తాయి. ముఖ్యంగా పాలకూర, తోట కూర తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. పొటాషియం ఉండే ఆహారాలు తీసుకుంటే.. రక్త పోటును త్వరగా తగ్గించడానికి అవకాశాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు.

**ప్రతిరోజూ ఒక టమాటా తినండి:**

టమాటాలు కూడా బీపీని కంట్రోల్ చేయడానికి చక్కగా ఉపయోగ పడతాయి. బీపీ ఉన్నవారు ప్రతి రోజూ ఉదయం ఒక టమాటా తింటే.. బీపీ అదుపులో ఉంటాయి. టమాటాలో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రక్త పోటును ఎదుర్కోవడానికి చక్కగా హెల్ప్ చేస్తుంది.

**చేపలు తినండి:**

బీపీ ఉండే వారు మంసాహారానికి బదులు చేపలు తింటే మంచి ఫలితం కనిపిస్తుంది. చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనేవి ఉంటాయి. ఇవి రక్త పోటును తగ్గించడంలో చక్కగా ఉపయోగ పడతాయి. అంతే కాకుండా ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గించడానికి కూడా సహాయ పడతాయి. చేపలు తీసుకోవడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది.

# స్ట్రాబెర్రీలు తింటే 7 ప్రయోజనాలు, ఏంటవి?



బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ అన్నింటిలో సెల్ డ్యామేజ్‌ని తగ్గించే యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుంది. ఇందులో ఉండే ఆరోగ్య ప్రయోజనాలేమిటో తెలుసుకుందాము.

స్ట్రాబెర్రీలోని యాంటీఆక్సిడెంట్లు కంటి శుక్లాలు నివారించడంలో, అంధత్వాన్ని దూరం చేయడంలో మేలు చేస్తాయి.

బ్లాక్ బెర్రీలోని విటమిన్స్ గుండెకు, ప్రసరణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తాయి.

స్ట్రాబెర్రీ ఫ్రూట్స్ తీసుకుంటే ఓరల్ క్యాన్సర్‌ను అడ్డుకోవచ్చని తాజా అధ్యయనంలో తేలింది.

స్ట్రాబెర్రీలో ఉండే యాంటీఆక్సిడెంట్స్, ఫైటోకెమికల్స్ పుష్కలంగా ఉండటం చేత, కీళ్ళనొప్పులను నివారిస్తుంది.

స్ట్రాబెర్రీలోని పొటాషియం రక్త ప్రసరణను క్రమబద్ధం చేయడంతో హైబ్లడ్ ప్రెజర్‌ను నిరోధిస్తుంది.

టైప్ 2 డయాబెటిస్, గుండె ఆరోగ్య సమస్యలను నివారించడానికి స్ట్రాబెర్రీ బాగా సహాయపడుతుంది.

మెదడుకు కావలసిన అన్ని పోషకాలు పుష్కలంగా ఉన్న ఈ బెర్రీస్ జ్ఞాపక శక్తి మెరుగుపడుతుంది.

# శ్రీ అసంగానంద ఆశ్రమంలో ఘనంగా జరగనున్న శివరాత్రి ఉత్సవాలు!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 8వ తేదీ శుక్రవారం పెదవాల్తేరు శ్రీ అసంగా నందాశ్రమంలోని శ్రీ మృత్యుంజ యేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆశ్రమ ఉపాధ్యక్షుడు మద్ది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ మృత్యుంజయేశ్వర ఆలయంలో శివరాత్రిరోజు సాయంత్రం నుంచి గంగా, గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి అయిదు పుణ్య నదుల నుంచి తెచ్చిన పవిత్ర నదీ జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తా మన్నారు. ఆ రోజున స్వామి వారికి వేకువ జామున ఐదు గంటల నుండి పంచామృతాభిషేకం సాయంత్రం నాలుగు గంటలకు పురవీధుల్లో ఉత్సవ విగ్రహ ఊరేగింపు సాయంత్రం 6 గంటలకు భక్తులతో పంచ నది జలాలతో అభిషేకం రాత్రి 12 గంటలకు భక్తులు తో క్షీరాభిషేకం అనంతరం సహస్రనా మార్చన రాత్రి ఒంటిగంటకు రుద్రాభిషేకం చేస్తామన్నారు. భక్తులందరూ ఈ పూజల్లో పాల్గొవాలని కోరారు. ఈ ఆలయంలో ప్రతి నెల 20వ తేదీన అన్నదానం జరుపుతున్నా మన్నారు. లింగోద్భవ సమయంలో అభిషేకం నిర్వహిస్తామన్నారు. మార్చి 30, 31 తేదీలలో 49 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. వీటిలో శ్రీకాళహస్తి, రాయపూర్ స్వాములు పాల్గొంటారన్నారు. ఆ రెండు రోజులు ఆశ్రమానికి వచ్చే భక్తులకు మూడు పూటలా ఆహారం ఉచితంగా అందిస్తామన్నారు. తమ ఆశ్రమంలోను, దేవాలయంలోను ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. భక్తులు తామే స్వయంగా తమ స్వ హస్తాలతో అభిసేఖాధి అర్చనలు చేసుకోవచ్చన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఆశ్రమ ఉపాధ్యక్షుడు విశ్వేశ్వరరావు, కార్యదర్శి మరడ అప్పారావురెడ్డి, ట్రస్టీలు కే.నారాయణమ్మ, జీ.చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి కి అనకాపల్లి సభలో మాట్లాడే హక్కు లేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అనకాపల్లి సభలో మాట్లాడే అర్హత లేదని 2019 కి ముందు ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాకు అమలు కాని హామీలు ఇచ్చి రైతాంగాన్ని సర్వనాశనం చేశారని, కార్మికులను నట్టేట ముంచారని, అనకాపల్లి జిల్లాకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రిగా చిరస్థాయిగా నిలిచిపోతారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు చేశారు. చెరుకు రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని,మూతపడిన ఫ్యాక్టరీలను తెరిపించి ఆధునీకరణ చేసి వారి జీవన ప్రమాణాలు పెంచుతామని హామీ ఇచ్చి వారి ఓట్లు దొంగలించి తుంగలో తొక్కారని నాగ జగదీశ్ అవేదన వ్యక్తపరిచారు. ఐదు సంవత్సరాలు గడుస్తున్న జిల్లాలో ఉన్న తాండవ, ఏటికొప్పాక, వి వి రమణ తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ లను వైసిపి ప్రభుత్వంలో మూసివేసారని రైతులకు కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా వారిని రోడ్డుకి ఈడ్చారని, చోడవరం షుగర్ ఫ్యాక్టరీకి 100 కోట్లు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసారని, ఫ్యాక్టరీలు మూసి వేయడం వల్ల చెరుకు రైతులు భూములు 27 వేల హెక్టార్ల భూమి గత ఐదు సంవత్సరాల నుండి బీడు భూములుగా మిగిలిపోయాయని, రైతులు క్రాఫ్ట్ హాలిడే ప్రకటించన వైనం వైసిపి ప్రభుత్వంలోనే చూస్తున్నామని, పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి, రైవాడకు నీరు అందిస్తామని నాడు మాయమాటలు చెప్పి నేటికీ అమలు చేయలేదని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. మెట్ట భూము రైతులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని అనకాపల్లి జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, దానికి చంద్రబాబు నాయుడు 108 కోట్లు నిధులు మంజూరు చేశారని, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారని, దాన్ని ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పులివెందులకు తరలించి, మెట్ట రైతులు నోట్లో మట్టి కొట్టారని, సొంత నియోజకవర్గంలో రైతులు ప్రయోజనాలు కాపాడలేని కోడిగుడ్డు మంత్రి అమర్నాథ్ అసమర్థత వల్ల అటకెక్కిందని, పరవాడ ఎన్టిపిఎస్ వల్ల బూడిద నుండి పరిష్కారం చూపి బాధిత గ్రామాలు తరలించి పర్యావరణాన్ని కాపాడుతామని, వాటికి ఎటువంటి పరిష్కారం చూపలేదని నాగ జగదీష్ అన్నారు. పాయకరావుపేటలో తాగునీరు సమస్య పరిష్కారం కాలేదని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ నెరవేర్చలేదని, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేక,ఆధునీకరణకు చేతులెత్తేసి, ఉన్న స్థలాన్ని 300 కోట్లు విలువైన భూమిని ముఖ్య మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు జిల్లా మంత్రి అమర్నాథ్ కుమ్మక్కై అమ్మకానికి పెట్టడంతో కొంతమంది రైతులుతో కలిపి కేసు వేయడం జరిగిందని, హైకోర్టు స్టే ఇవ్వటం వల్ల రైతుల ఆస్తులను కాపాడుగలిగామని నాగ జగదీష్ తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడతామని పదేపదే చెప్పే ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఏరియా జిల్లా ఆస్పత్రిని 68 కోట్లతో రూపాయలతో 300 పడకల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేసి కేజీహెచ్ తరహాలో అన్ని విభాగాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పేరే తప్ప నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, రోగులకు సరైన సౌకర్యాలు లేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని నాగ జగదీశ్ ఆవేదన వ్యక్తపరిచారు. రైతాంగం ప్రకృతి పై ఆధారపడడం తప్ప ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలంలో ఒక పంట కాలువ గాని, గ్రోయిన్లు మరమ్మతులు గాని ఒక్కసారి కూడా చేయలేని వైసీపీ ప్రభుత్వానికి జగన్ రెడ్డికి ఈ ప్రాంతంలో మాట్లాడే హక్కు ఎక్కడదని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తేనే ఓట్లు అడుగుతామని చెప్పిన వారు ఏ మొఖం పెట్టుకొని ఇక్కడ సభలు నిర్వహిస్తున్నారని, అనకాపల్లి ప్రజలను మోసం చేయడానికి ముఖం చెల్లక చిన్న గ్రామం పిసినికాడ కు పరిమితం అయ్యారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పార్టీ నాయకులు పూడి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను కన్నరోజు కథ

సౌదామిని వంట పూర్తి చేసి రెండోసారి కాఫీ చేసి పేపర్ చదువుతున్న భర్త అశోక్ కు ఇచ్చి తానూ తాగుతూ అక్కడే కూర్చొబోయింది.

ఇంతలో లాండ్ లైన్ మ్రోగింది. ఒక చేత్తో కాఫీ కప్పు పట్టుకుని రెండో చేత్తో ఫోన్ రిసీవర్ ఎత్తింది.

" హలో అమ్మా! ఏం చేస్తున్నావ్? నేను చెప్పింది గుర్తుందిగా. తొందరగా పని తెముల్చుకుని ఐదుగంటల వరకు రెడీగా ఉండండి.నేనిచ్చిన కొత్తచీర మాత్రమే కట్టుకోవాలి. బ్లౌజ్ కూడా కుట్టించాకదా. నాన్నగారికి కూడా చెప్పు. నేను కార్ పంపిస్తా..లేట్ చేయొద్దు మరి." అని హడావిడిగా చెప్పింది కూతురు భావన..

"అమ్మలూ... నీ పుట్టినరోజు నాడు కూడా ఈ హడావిడి ఎందుకురా? నీ ఆఫీసు ప్రోగ్రాం కాగానే పిల్లలు, అల్లుడుతో కలిసి ఇంటికొచ్చేయి. నీకిష్టమైనవి చేసి ఉంచుతా. అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కలిసి తిందాం.. ఎన్ని రోజులైంది మనమంతా కలిసి. నువ్వేమో ఎప్పుడూ బిజీ బిజీ అంటావు" అనునయంగా చెప్పింది సౌదామిని.

"అమ్మా! పది రోజుల ముందునుండి చెప్తున్నా. ఇవాళ మా ఆఫీసు వార్షికోత్సవంతోబాటు నాకు అవార్డు ఇస్తున్నారు. నా పుట్టినరోజు కూడా అని నిన్నూ, నాన్నగారిని రమ్మని. మళ్లీ ఇప్పుడిలా అంటావేంటి. నా మాటంటే అసలు లెక్కలేదా నీకు. అవునులే.. నిన్ను రమ్మన్నాను చూడు నాదే తెలివితక్కువతనం. ఇంతకీ వస్తున్నావా లేదా. ఆఖరిసారి అడుగుతున్నా!" కోపంగా అరిచింది భావన.

"వస్తున్నా తల్లీ! అంత నిష్ఠూరాలెందుకు? నువ్వు ఇచ్చిన చీరనే కట్టుకునే వస్తాను. సరేనా!! ఐదుగంటలకు కార్ పంపించు" నవ్వుకుంటూ చెప్పింది.

పేపర్ చదువుతూనే ఇటువైపో చెవి వేసిన అశోక్ కూడా గుంభనంగా నవ్వుకున్నాడు..

ఫోన్ పెట్టేసి తర్వాత సౌదామిని నిశ్శబ్దంగా కూర్చుంది. ఏమీ మాట్లాడలేదు. అశోక్ అలసిపోయినట్టుంది అని కాస్సేపు చూసాడు. కాని తన ధోరణిలో మార్పు రాలేదు.

"ఏంటి సౌదా! ఏమైంది? ఈ మధ్య నువ్వు చాలా డల్ గా ఉంటున్నావు. ఆరోగ్యం బావుంది కదా. ఏనా జరిగిందా. నాకు చెప్పొచ్చుగా.. ఇంట్లో ఉన్నదే మనమిద్దరం. నువ్విలా ఉంటే ఎలా?"

"అంత సీరియస్ ఏమీ లేదండి. బాధ్యతలేమీ లేవు, పిల్లలు ఎవరి సంసారాల్లో వాళ్లు సంతోషంగా ఉన్నారు. అబ్బాయి కూడా మనకు దగ్గరలో లేడు. వాడి పిల్లలను కూడా చూడలేదు మనం.

అయిదేళ్లయిపోయింది వాడు ఇండియా వచ్చి. రమ్మంటే సెలవులు లేవంటాడు. అమ్మాయి పిల్లలు కూడా పెద్దవాళ్లయ్యారు. వాళ్లు స్కూళ్లు అంటూ మనకు కనపడడం తగ్గిపోయింది.

వాళ్లను నేనేమీ అనడం లేదు, కాని ఈ ఒంటరితనాన్ని కాదు గాని, ఖాళీ సమయాన్ని భరించలేకపోతున్నాను.

మనిద్దరికి వంట చేయడం, పూజ, పుస్తకాలు తప్ప నాకు వేరే పనేమీ లేదు. మీరన్నా కనీసం స్నేహితులతో క్లబ్బులో కలుస్తుంటారు.." ఉదాసీనంగా అంది సౌదామిని.

"అలాంటప్పుడు నువ్వు మళ్లీ ఎందుకు చదువుకోకూడదు. రోజూ కాలేజీకి వెళ్లేపని లేకుండా దూరవిద్యలో చేరు. పెళ్లప్పుడు ఎమ్.ఏ.తో ఆపేసావు కదా. ఇంకా చదువు. మనకు డబ్బులకేమీ కొదువ లేదు. నీకు తీరిక సమయం కూడా చాలా ఉంది. ఎమ్.ఫిల్. లేదా పిహెచ్.డి చేయొచ్చుగా.. కాలక్షేపం ఉంటుంది. ఈ నిరాశ, నిరాసక్తత కూడా మాయమైపోతుంది." అన్నాడు అశోక్.

"ఇప్పుడు చదువా? అందరూ నవ్వుతారేమోనండి.. చదువంటే నాకు ఇష్టమే కాని చిన్నపిల్లలతో కలిసి పరీక్షలు రాయడం.. అదీ నావల్ల కాదేమో.. సరేలెండి చూద్దాం. ఏది ఎలా జరగాలనుందో" అంటూ లేచి వంటింట్లోకి వెళ్లి సర్దడం మొదలుపెట్టింది. కాని తన ఆలోచనల్లో మౌనంగా మారిపోయింది.

సాయంత్రం సరిగ్గా ఐదుగంటలకు భావన పంపిన కారు వచ్చింది. అప్పటికే తయారై ఉన్న సౌదామిని, అశోక్ లు ఇంటికి తాళం వేసి బయలుదేరారు.

వాళ్లు భావన ఆఫీసు ప్రాంగణానికి చేరుకునేసరికి, అక్కడంతా కోలాహలంగా ఉంది. ఉద్యోగులంతా హాలులోకి ప్రవేశిస్తున్నారు.

తల్లిదండ్రులను చూసిన భావన వారికి ఎదురొచ్చి అమాంతంగా తల్లిని కౌగిలించుకుంది.

"అమ్మా! ఈ నెమలిపింఛం రంగు పట్టుచీర నీకు ఎంత బావుందో... చాలా అందంగా కనిపిస్తున్నావు.

కదా నాన్నగారు?" అని అడిగింది.

అశోక్ మందహాసం చేసాడు. సౌదామిని మాత్రం సిగ్గుపడిపోయింది. భావన వాళ్లిద్దరినీ మొదటి వరుసలో కూర్చోబెట్టి మళ్లీ కలుస్తానని స్టేజి వెనుకవైపు వెళ్లిపోయింది.

మెల్లిగా హాలు నిండిపోయింది. కంపెనీ 10వ వార్షికోత్సవంతోబాటు, ఇటీవలే ఒక పెద్ద విదేశీ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసినందుకు చాలా ఘనంగా ఏర్పాట్లు చేసారు.

ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ మానేజర్ భావన కాబట్టి తనకి ఇంకా ఎక్కువ భాధ్యతలు ఉన్నాయి. కంపెనీలోని అన్ని విభాగాలలో పనిచేసే ఉద్యోగులందరూ వచ్చినట్టున్నారు. కోలాహలంగా ఉంది హాలంతా..

భావన పిల్లలను అల్లుడు తీసుకుని వస్తాడని వాళ్లకోసం ఎదురు చూడసాగింది సౌదామిని.

మరోగంటలో ముఖ్య అతిధి రాగానే కార్యక్రమం మొదలైంది. కంపెనీ డైరెక్టర్లు, ముఖ్య అతిధి ప్రసంగాలు ముగిసిన తర్వాత ప్రాజెక్టులో పాల్గొన్నవారందరికీ బహుమతులు ఇచ్చారు.

వాళ్ల నాయకురాలిగా ఎంతో సమర్థవంతంగా పనిచేసిన భావనను అందరూ ప్రశంసించారు.

అంతేకాకుండా ఈరోజు భావన పుట్టినరోజు కాబట్టి మరింత ఘనంగా శుభాకాంక్షలు అందిద్దామని కంపెనీ చైర్మన్ ప్రకటించాడు.

సౌదామిని భావన పిల్లలకోసం అటూఇటూ చూస్తూనే భావనకు వస్తోన్న అభినందనలు చూసి మురిసిపోతోంది.

పది నిమిషాల్లో ఒక పెద్ద కేకును స్టేజ్ మధ్యలో టేబుల్ మీద పెట్టారు. స్టేజ్ మొత్తం రంగురంగుల బెలూన్లను కట్టారు. భావనను పిలిచారు. భావన ముందుకొచ్చింది.

కాని "ఒక్క నిమిషం" అంటూ మైక్ దగ్గరకు వెళ్లి "అమ్మా! ఒక్కసారి స్టేజ్ మీదకు రావా? నాన్నగారు కూడా రావాలి. నాకోసం.." అని పిలిచింది. వెంటనే అందరూ చప్పట్లు కొట్టారు.

మేమెందుకు అనుకుంటూ సందేహంగానే సౌదామిని, భర్తతో కలిసి స్టేజ్ మీదకు వచ్చింది.

భావన తల్లిని కేక్ ముందు నిలబెట్టింది. అటు, ఇటు తను, తండ్రి నిలబడ్డారు. కేక్ మీద రాసింది చదివిన సౌదామిని నివ్వెరపోయింది.. భావనకు బదులు తన పేరు కనఫడింది. అమ్మకు శుభాకాంక్షలు అని..

అయోమయంగా కూతురివైపు చూసింది.

భావన చిరునవ్వుతో మైక్ ముందుకు వచ్చి " ఫ్రెండ్స్! ఇవాళ కంపెనీ విజయోత్సవాల తోబాటుగా నా పుట్టినరోజు కూడా జరపాలని అనుకోవడం చాలా సంతోషంగా ఉంది. కాని ఇవాళ నా పుట్టినరోజు కాదు" అని ఆగింది..

"అవును.. ఇది నా పుట్టినరోజు కాదు. మా అమ్మ, నన్ను కన్నరోజు. తను అమ్మగా మారినరోజు. ఈ రోజు నా జన్మకు కారణమైన నా తల్లికి కాక నాకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడమేంటి?

అందుకే ఈ రోజును మా అమ్మ నన్ను కన్నరోజుగా జరుపుకోవాలనుకుంటున్నాను. చిన్నప్పుడు ప్రతీ సంవత్సరం అమ్మ మన పుట్టినరోజు పండగలా జరుపుతుంది. కొత్తబట్టలు, చాక్లెట్లు, స్వీట్లు... ఎన్ని చేసేదో, కాని పెద్దయ్యాక మన పుట్టినరోజులో అమ్మ అంతగా కనిపించదు. స్నేహితులు, కాబోయే భర్త లేదా అత్తవారింటివారు మాత్రమే ఉంటారు. కాని మన పుట్టుకకు కారణమైన అమ్మలేని మన పుట్టినరోజును ఎంత ఘనంగా జరుపుకున్నా వృధాయే కదా. అందుకే ఈ విజయోత్సవ వేళ అమ్మకే ఈ రోజు అంకితం.. అమ్మా! అటు చూడు"అంటూ స్టేజ్ కుడివైపుకు చూపించింది..

అది చూసిన సౌదామిని ఆశ్చర్యపోయింది. తను చూస్తుంది కలయా? నిజమా ? అని నమ్మలేకపోయింది.

అమెరికాలో ఉండే సౌదామిని కొడుకు అన్వేష్, కోడలు స్వప్న, మనవరాళ్లు శిల్ప, శ్రేయ కనబడ్డారు. వారి వెనకాలే అల్లుడు, మనవళ్లు నేహంత్, శ్రేయాంశ్... మనవరాళ్లు ముచ్చటగా పట్టుపరికిణీలలో, మనవళ్లు సిల్క్ కుర్తా పైజామాలు వేసుకుని ఎంత ముద్దుగా ఉన్నారో..

సౌదామిని తన కొడుకును చూసి అయిదేళ్లయింది. మనవరాళ్లను కూడా మొదటిసారి ప్రత్యక్షంగా చూస్తోంది. వాళ్లు పుట్టినప్పటినుండి వాళ్ల ఆటలన్నీ స్కైప్ లోనే చూడడం. వాళ్లంతా వచ్చి సౌదామినిని చుట్టుముట్టారు. మనవళ్లు, మనవరాళ్లు అమ్మమ్మా!బామ్మా! అంటూ కౌగిలించుకున్నారు..

సౌదామినికి సంతోషంతో కళ్లనీళ్లు వచ్చేసాయి. అది చూసి హాల్లో ఉన్నవారికి కూడా మనసు చెమరించింది.

భావన పిలవగానే పిల్లలు నలుగురూ వచ్చి మైక్ ముందు నిలబడి నెల రోజులనించి ప్రాక్టీసు చేసిన, సౌదామినికి ఇష్టమైన అన్నమయ్య కీర్తనను పాడారు.

కంపెనీ చైర్మన్, డైరెక్టర్లు కూడా ఈ ఏర్పాట్లు ముందే తెలుసన్నట్టు చిరునవ్వులతో నిలబడ్డారు.

అన్వేష్ వచ్చి మైక్ అందుకున్నాడు.." ఫ్రెండ్స్.. నిజానికి ఇది అక్కకి సంబంధించిన ప్రోగ్రామ్.. తన కంపెనీ, తన ప్రాజెక్టు విజయంతోపాటు తన పుట్టినరోజు కూడా.. కాని ఇలా తన పుట్టినరోజును అమ్మ కన్నరోజుగా మార్చడం అన్న ఆలోచన వచ్చినందుకు నిజంగా హాట్సాఫ్ అక్కా.. నువ్వు చెప్పింది నిజమే..

అమ్మలేకుండా మనం లేము. మన పుట్టినరోజును అమ్మ ఎప్పటికీ మర్చిపోదు కారణం తను నవమాసాలు మోసి కని, అల్లారుముద్దుగా, క్రమశిక్షణతో పెంచుతుంది. అమ్మకు తోడుగా నాన్న ఎప్పుడూ వెన్నంటే ఉన్నారు. నాన్న డబ్బులు కట్టినంత మాత్రాన మనం ఇంజనీర్లు, డాక్టర్లం అయిపోతామా.. మనకోసం, మన చదువులు, సంతోషంకోసం నాన్న సంపాదనలో బిజీగా ఉంటారని, మన ప్రతీ అవసరం అమ్మకు తెలుసుకుంటుంది..ఎంత కష్టమైనా తీర్చడానికి ప్రయత్నిస్తుంది. నాన్నను, మనను, మన పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకుంటుంది అమ్మ.

కాని తన అవసరాలు, ఇష్టాల గురించి ఎవరికి ఎంత తెలుసని. కనీసం తన పుట్టినరోజు కూడా మనం గుర్తుపెట్టుకోము. ఎందుకంటే మనం మన ఉద్యోగ, వ్యాపార, కుటుంబ వ్యవహారాల్లో బిజీ కాబట్టి...

ఇప్పుడు అక్క కారణంగా నేను చేస్తున్న తప్పు కూడా తెలిసి వచ్చింది. అందుకే సెలవులు లేవు, తీరిక లేదు అంటూ అమ్మ దగ్గరకు రావడాన్ని వాయిదా వేస్తున్న నేను వెంటనే వచ్చేసా. నేను రావడమే అమ్మకు పెద్ద బహుమతి అని నాకు తెలుసు కదా" అని ఉద్వేగంతో మాట్లాడిన అన్వేష్ కళ్లు తుడుచుకుంటూ తల్లి దగ్గరకు వెళ్లాడు.

సౌదామిని ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఏం మాట్లాడాలో కూడా తెలీడం లేదు. కూతురి ఆలోచనకు సంతోషించాలా? తన పిల్లలు తనను ఇంతగా ప్రేమిస్తూ, గౌరవిస్తున్నందుకు సంతోషించాలా అర్థం కాని స్థితిలో ఉంది. భర్త, పిల్లలు, మనవళ్లతో కేక్ కట్ చేసింది. హాలు మొత్తం కరతాళ ధ్వనులతో మారుమ్రోగిపోయింది.

"అమ్మా! మీరు మా అందరికీ రెండు మంచి మాటలు చెప్పండి. తల్లిమీద ఇంత మంచి అభిప్రాయం , ప్రేమ, ఆప్యాయతలు ఉన్న మీ పిల్లలను చూస్తే మీ పెంపకం, మీరు నేర్పిన సంస్కారం కనిపిస్తున్నాయి. ఇవి ఈనాటి పిల్లలందరికీ అర్థమవ్వాలి. చెప్పండి ప్లీజ్.. " అని రిక్వెస్ట్ చేసాడు కంపెనీ చైర్మన్ నారాయణరావు..

"అయ్యో! నేనేం మాట్లాడగలను. మీరనుకున్నంత గొప్పదాన్నేమీ కాదు. అందరిలాంటి తల్లినే. వద్దు" అంటూ చేతులు జోడించి మొహమాటంగా చెప్పింది సౌదామిని.

"మాట్లాడాలి....మాట్లాడాలి.. "అంటూ హాల్లో కేకలు వినపడ్డాయి.

భావన కూడా తల్లిని మాట్లాడమనడంతో తప్పనిసరై మైక్ ముందుకు వచ్చింది.

"వేదిక మీద ఉన్న పెద్దలకు, వేదిక క్రింద ఉన్న పెద్దలకు నమస్కారాలు. పిల్లలకు ఆశీర్వాదాలు. మా పిల్లలు నామీద ఉన్న ప్రేమతో మరీ గొప్పగా చెప్తున్నారు కాని నేను చేసిందేమీ లేదు. అందరు అమ్మలలాగానే నా పిల్లలు కూడా గొప్ప చదువులు చదవాలి, మంచి ఉద్యోగంలో స్థిరపడాలి. పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నాను. వారికి తగిన సహాయ సహకారాలను అందించాను.

కాని మీరంతా నా పిల్లల ఈడువాళ్లే కాబట్టి ఒక్క మాట మాత్రం చెప్పాలనుకుంటున్నాను.

పెద్ద చదువులు చదవండి. ఉద్యోగాలు చేయండి. సంపాదించండి.

కాని కుటుంబాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయకండి. కుటుంబం అంటే తల్లిదండ్రులే కాదు భాగస్వామి, పిల్లలు కూడా... మీరు ఎంత సంపాదించినా మీకోసం మీ పిల్లలకోసమే కదా. మీరు మీ భాగస్వామితో , పిల్లలతో ఆనందంగా ఉండడానికి కావలసినంత సంపాదించండి చాలు.

తరతరాలకు సంపాదించడం కోసం ఇప్పటి మీ సంతోషాలను, జీవితాలను పణంగా పెట్టకండి. యంత్రాలలా కాకుండా మనుషుల్లా మీ మనసుకు తగినట్టుగా బ్రతకండి.. అంతే..

మరొక్కమాట.. మీ పుట్టినరోజు సంబరాలు మీకు మాత్రమే సొంతం కాదు. మీ జన్మకు కారణమైన అమ్మానాన్నలు కూడా ఉన్నారని మాత్రం మరచిపోవద్దు. ఉంటాను " అని వినయంగా చెప్పింది.

కంపెనీ ఉద్యోగులు, చైర్మన్, డైరెక్టర్ల కరతాళ ధ్వనులతో హాలంతా మారుమ్రోగిపోయింది.

భర్త, పిల్లలతో కలిసి సంతోషంగా ఇంటికి బయలుదేరింది సౌదామిని.

ఇప్పుడు ఆమెకు ప్రపంచాన్ని జయించినంత సంతోషంగా ఉంది.. కారులో కూడా మనవళ్లు, మనవరాళ్లతో తెగ కబుర్లు చెప్పసాగింది, వాళ్ల కబుర్లు వింటూ చిన్నపిల్లలా మారిపోయింది.. తన కూతురు, కొడుకు కలిసి చేసిన ఈ కార్యక్రమంలో తన వంతు బాధ్యతను పూర్తి చేసానన్న తృప్తితో ఆ మనోహరమైన దృశ్యాన్ని అశోక్ చూస్తూ ఉండిపోయాడు.

ఇంటికి రాగానే అందరూ హాల్లో చేరారు. వాళ్లకు భోజనం ఏర్పాట్లు చేయడానికి వంటింట్లోకి వెళ్లబోతున్న సౌదామినిని బలవంతంగా హాల్లోనే కూర్చోబెట్టారు. అంతలోనే హొటల్ నుండి ఆర్డర్ చేసిన భోజనం వచ్చేసింది.

సౌదామిని, భర్తను, పిల్లలను, వాళ్ల పిల్లలను చూసుకుంటూ పట్టరాని ఆనందంతో పొంగిపోయింది. వాళ్లు రావడం ఒక ఎత్తైతే తను కన్నరోజు అంటూ అంత గొప్ప గౌరవాన్ని ఇవ్వడం గురించి తలుచుకుని ఇంకా ఆశ్చర్యంగానే ఉంది.

తమ పిల్లలతో పాటు అమ్మకు అటు ఇటు కూర్చున్న భావన, అన్వేష్ కలిసి తాము నెలరోజులనుండి ప్లాన్ చేసిన ఈ కార్యక్రమం గురించి తల్లికి వివరించసాగారు. వాళ్లకు తోడుగా నిలిచిన కోడలు, అల్లుడు, అశోక్ దూరం నుండే వాళ్లను చూసి నవ్వుకున్నారు. వాళ్ల మాటలు ఎంతకీ ఆగడం లేదు..

"సౌదా! ఇదిగో నా తరపున నీకో చిన్న బహుమతి. నీకు చాలా ఇష్టమైనదే అని నాకు తెలుసు" అంటూ అశోక్ ఒక కవర్ ఆమె చేతిలో పెట్టాడు.

"అయ్యో! ఇప్పుడు మీరు కూడా బహుమతి ఇవ్వాలా? పిల్లలకు తోడుగా ఉండి ఇదంతా చేయించారు చాలదూ.. ఏముంది ఈ కవర్ లో?" అంటూ కవర్ తెరిచింది.

పిల్లలందరూ కూడా ఆ కవర్ లో ఏముందా అని ఆసక్తిగా చూసారు.

సౌదామిని పేరు మీద ఎమ్.ఫిల్ అప్లికేషన్ ఫారమ్ పూర్తిగా నింపి, కావలసిన సర్టిఫికెట్లు జతచేసి ఉన్న కాగితాలవి. సంతకం పెట్టి సబ్మిట్ చేస్తే చాలు.

అది చూసి పిల్లలంతా సంతోషంగా చప్పట్లు కొట్టారు.. ఆ నవ్వులు, కేరింతలు సౌదామిని మొహంలో కూడా ప్రస్ఫుటంగా కనిపించాయి.

# వికలాంగుల అంశాలను మ్యానిఫెస్టోల్లో పెట్టండి

## రాజకీయ పార్టీలకు ఎన్‌పిఆర్‌డి డిమాండ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వికలాంగుల అంశాలను రాజకీయ పార్టీలు వారి మ్యానిఫెస్టోల్లో పెట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 25 లక్షల మంది వికలాంగులు కష్టాల్లో ఉన్నారని, వికలాంగుల చట్టం - 2016 అమలుకాకపోవడంతో భద్రత కరువైందని, సంక్షేమ పథకాల్లోనూ పాలకులు కోతపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. నేటికీ వివక్షత కొనసాగుతోందని తెలిపింది. ఇటువంటి తరుణంలో అన్ని విధాలా ఆదరవుగా నిలిచే వారికే ఎన్నికల్లో వికలాంగుల మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. వేదిక ప్రాంతీయ సమావేశం విశాఖ డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఎం.అడివయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వికలాంగుల చట్టాన్ని, పథకాలను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.3000 పింఛన్‌ను రూ.6000కు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టం - 2016ను పటిష్టంగా అమలు జరపాలని కోరారు. అర్హులందరికీ ఎటువంటి నియమ నిబంధనలూ పెట్టకుండా మోటారు వాహనాలు, ఇతర ఉపకరణాలు అందజేయాలన్నారు. అన్ని రకాల బస్సు సర్వీసుల్లో వికలాంగులు ఉచితంగా ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు మాట్లాడుతూ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా పూర్తి సబ్సిడీతో రూ.10 లక్షల రుణం మంజూరు చేయాలన్నారు. వికలాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.5 లక్షలకు పెంచి ఇవ్వాలని కోరారు. వైసిపి హయాంలో పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహక మొత్తాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రతి వికలాంగునికి/ వికలాంగురాలికి వివాహంతో సంబంధం లేకుండా అంత్యోదయ కార్డు ఇచ్చి 35 కిలోల బియ్యం పంపిణీ చేయాలని, ఇతర నిత్యావసరాలను, ఏడాదికి ఆరు గ్యాస్ సిలిండర్లును ఉచితంగా ఇవ్వాలని కోరారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాల్లో 5 శాతం రిజర్వేషన్‌ను విధిగా అమలు చేయాలన్నారు. వికలాంగ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని, అనువైన చోటుకు బదిలీ చేయాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి వికలాంగుని కుటుంబానికీ 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.తులసీదాస్ మాట్లాడుతూ పాలకులు వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. తక్షణమే అన్ని రాజకీయ పార్టీలూ వికలాంగుల డిమాండ్లపై స్పందించి మ్యానిఫెస్టోల్లో పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులు బి.నూకప్పారావు, పాల వెంకయ్య, జి.వెంకటరమణ, బాలకృష్ణ, శ్రీనివాస్, వరలక్ష్మి, వి.దుర్గ పాల్గన్నారు. అనంతరం రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోల్లో పెట్టాల్సిన వికలాంగుల అంశాలతో కూడిన డిమాండ్ల పత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు.

## లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న లే అవుట్లలో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి సర్వహక్కుల కల్పిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.గతంలో ఏ ప్రభుత్వం హయాంలో అందించిన ఇంటి స్థలాలకు లబ్ధిదారులకు పేరున రిజిస్టర్ చేసిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. మండలంలోని అప్పలరాజుపురం,తారువ గ్రామలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణి చేసారు. తారువలో 10 మందికి, అప్పలరాజుపురం 31 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ జెడ్పీటీసీ లాలం శారదా జానకి రామ్, ఎంపీపీ కూరచ జయమ్మ , దేవరాపల్లి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు రెండు మండలాల రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిర్మల హృదయ్‌లో సెయింట్ జోసఫ్ కళాశాల వితరణ కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కళాశాల పూర్వ ప్రిన్సిపల్,సిస్టర్ డా.ఎన్.డి. వెరోనిక ఐదవ వర్ధంతి సందర్భంగా జ్ఞానాపురం నిర్మల హృదయ్ లోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ కార్యాలయ సహాయక సిస్టర్లు మేరీ ,జైన్, నాన్సీ , వైస్ ప్రిన్సిపాల్ హేమ అధ్యాపకులు డాక్టర్ పీకే జయలక్ష్మి, డా. హరిణి హోం ని సందర్శించి వందకు పైగా స్టీలు కంచాలు, గ్లాసులు, గ్లూకోస్ ప్యాకెట్లు, పళ్ళు పంచి పెట్టారు. విద్యార్థులు వృద్ధులని పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. సిస్టర్లు అక్కడి సౌకర్యాలని, వసతులను పరిశీలించారు.

## నేత్రదానం ద్వారా కంటి చూపు కల్పించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అన్ని దానాల లోకి నేత్రదానం ఎంతో గొప్పదని విశాఖ ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కోఆర్డినేటర్ కాత్యాయని అన్నారు. స్థానిక జార్జిక్ క్లబ్ లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరీపతి మాస్టారు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో కాత్యాయిని నేత్రదానం గూర్చి పూర్తిగా వివరించారు. మాట్లాడుతూ ఏ వయసులో వారైనా నేత్రదానం చేయవచ్చని చనిపోయిన ఎనిమిది గంటల్లోపు నేత్రాలు తీసుకోవడం జరుగుతుందని ఒక వ్యక్తి నల్ల గుడ్డులో ఐదు పొరలు ఉంటాయని సదరు వ్యక్తి నేత్రదానం చేస్తే నలుగురినీ చూపించిన వారు అవుతారని, నేత్రదానం గురించి వివరించారు. ఈ సమావేశం లో ఆమె ప్రసంగానికి స్పందించి సుమారు పదిమంది నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చారు. సమావేశంలో మార్చిలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సుమారు 15 మంది సభ్యులకు జన్మదిన వేడుకలు జరిపించి కేక్ కట్ చేయించి సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి వి ఎల్ ఎం శర్మ కోశాధికారి విల్లూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం బి వి స్వామి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కొంత్రాయిగుడలో నీటి సమస్య పరిష్కారం చేయాలి

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వేలి మండలం బస్కి పంచాయితీ కొంత్రాయిగుడ గ్రామంలో ప్రతి ఏట నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే ఈ సమస్యపై మెమోరండలు ఇచ్చి ఆందోళనలు చేసినప్పటికీ కూడా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం కారణంగా కొంత్రాయిగుడ గిరిజనులకు నీటి సమస్య పరిష్కారం కావడం లేదు. అనారోగ్యంతో ప్రతీ యేట కొట్టుమిట్టాడుతున్నారు. ప్రతి సంవత్సరం నీటి సమస్య ఉంది అని తెలిసిన ఈరోజు వరకు పరిష్కారం చేయకపోవడం బాధాకరం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం అయింది అందుచేతనే నిధులు కేటాయించకపోవడం వలనే పంచాయతీలో నీటి సమస్య పెరుగుతుంది.

ఇప్పటికైనా కొంత్రాయిగూడ గ్రామం తో పాటు పంచాయతీలో నీటి ఎద్దడిని పరిష్కారం చేయడానికి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు సమర్థి బాబురావు, వార్డు మెంబర్ సమర్థి మొస్య డిమాండ్ చేయడం జరుగుతుంది.

వేసవి కాలం కావడంతో పూర్తిగా ఊట నీరు ఇంకి పోవడం జరిగింది. కొంతరాయిగూడ లో నీటి సమస్య తక్షణమే పరిష్కారం చేయని యెడల ఆందోళన చేస్తామని గిరిజనలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 7, 8 తేదీల్లో పట్నంలోని గవరపాలెం కొబ్బరి తోటలో జరుగునున్న ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు స్థానిక ఎస్థి బిల్డర్, సంఘ సేవకులు కాంద్రేగుల శ్రీరామ్ ఆర్థిక సహకారంతో క్రీడాకారులకు టీ షర్ట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ శివ, విల్లూరి ప్రసాద్, ఎల్లపు గోవింద, పీలా రమణారావు, పొలిమేర శ్రీనివాసరావు ,మళ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రమ్‌ను సందర్శించిన త్రిదండి దేవనాథ జీయర్ స్వామి



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని బుధవారం ఉదయం త్రిదండి దేవనాథ జీయర్ స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమా దేవిదంపతులు సాదరంగా ఆహ్వానించారు. దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాసరమేష్ ఆచార్యులు సంయుక్తంగా త్రిదండి దేవనాథ జీయర్ స్వామి కోసం ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం తీర్థగోష్టిలో స్వామీజీ భక్తులను ఆశీర్వదించారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యువత భవిష్యత్తు మరియు ఆలోచన విధానం గురించి అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సమత కళాశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యువత భవిష్యత్తు మరియు ఆలోచన విధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ సీనియర్ టీచర్ అరుణకుమారి కుమరాడ గారు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వారు 180 దేశాల్లో 42 సంవత్సరాల నుంచి పదివేల సెంటర్లను నడుపుతున్నారని తెలియజేశారు. ఆధునిక పరిస్థితులను బట్టి యువత యొక్క ఆలోచన విధానం ఎలా ఉండాలో విద్యార్థులకు సవివరంగా వివరించారు. విద్యార్థులు శక్తిమంతంగా ఆలోచించి నప్పుడే మన యొక్క దేశం అభివృద్ధి పదంలో ఉంటుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్. జి .శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు గీతా శ్రీకాంత్, ఫాల్గుణరావు గారు, సురేష్ కోర్ మరియు కళాశాల డీన్. డాక్టర్. ఎస్ .విజయ రవీంద్ర, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసరు బి.రాజేష్‌కుమార్, మరియు వ్యాయామ విభాగ అధిపతి జి.రామకృష్ణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లి సంబరాలు

పచ్చితాటాకులతో నేసిన పందిట్లో కూర్చున్న పెద్దలతో కళకళలాడిపోతోంది ముఖేశ్ అంబానీగారి పెళ్ళిల్లు..

గుమ్మానికి ఎదురుగా నించోబెట్టిన పసుపురాట పచ్చగా మెరిసిపోతోంది..

అంగరంగ వైభవంగా జరుగుతోన్న ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ కోసమని దగ్గరి చుట్టాలందరూ రెండ్రోజుల ముందే దిగిపోతే, ఎడతెరిపి లేని పనులతో సతమతమైపోయే బిజీగా ఉండే వ్యాపారస్తులు మాత్రం ఒక్కొక్కళ్ళుగా పందిట్లోకి దిగుతున్నారు..

వారందరి సెంటుతో కల్సిన మల్లెల పరిమళాలు.. ఎక్కణ్ణుంచో రోకలిపోట్లు.. మరోపక్క గాడిపొయ్యి విసుర్తోన్న వేడిగాలులు..

అంబానీగారు అందరికి కావాల్సిన పెద్దమనిషి గనుక చిన్నాచితకా అందరూ తలొక పని మీదేసుకుని తెగ తిరిగేస్తున్నారు.

పంచె పైకెగ్గట్టి హడావుడి పడిపోతూ "అబ్బా అబ్బా అబ్బా.. ఆడ, మగపెళ్ళివాళ్ళం కల్సి జేసుకుంటోన్న సయ్యంగనుక అన్నీ నా నెత్తిమీదే పడ్డాయ్.." తెగ కాలుతొక్కేసుకుంటున్నాడు అనిల్ అంబానీ..

"రేయ్.. గాడిపొయ్యి దగ్గర ఎవర్ని కూర్చోబెట్టారు.?"

"బికనీర్ వాలా పెదనాన్నగారు చూసుకుంటొన్నారు.." చెప్పాడు సూటేసుకున్న ఒకాయన.

"కొబ్బరిబొండాలు, అరటిగెలలు వచ్చాయా.. ?"

"వచ్చాయి.."

"మరి తమలపాకు చెక్కలూ.."

"యావండీ కింగ్ ఫిషర్ మాల్యాగారూ.. మీరేమనుకోకుండా కొంచెం ఆ విడిదింటికి పానకం కావిడి వెళ్ళిందో లేదో చూస్తారా.." అనిల్ హడావుడి పెట్టాడు..

ఏంటి నేనా అన్నట్టు ఎగాదిగా చూశాడు పచ్చరంగు కళ్ళజోడు పెట్టుకున్న ఆ మాల్యాగారు..

"ఆ మీరే.. మీ గోప్యతకి భయమేమీ లేదు.. ఇక్కడంతా మనవాళ్ళే..!!" అనిల్ ధైర్యం జెప్పగానే అక్కణ్ణుంచి గొణుక్కుంటూ విడిదింటివైపు పోయాడు విజయ్ మాల్యా..

అక్కడ దొడ్లో కూరగాయలు తరిగేవాళ్ళని అజమాయిషీ చెయ్యడంలో హల్దీరామ్ కంపెనీ అగర్వాల్ గారు ముందున్నాడు. ఆ పక్కగా భోజనాల వడ్డన దగ్గర నిలబడి అందరికీ అన్నీ అందుతున్నాయా లేదాని స్విగ్గీ ఓనర్ పర్యవేక్షిస్తున్నాడు..

ఇక్కడ వీధిలో చిరునవ్వులు చిందిస్తూ పందిట్లోకి ఒక్కొక్కరుగా అడుగుపెడుతోన్న పెద్దల్ని చూస్తూ చిన్నవాళ్ళు లేచి వినయంగా నించుంటుంటే, పెళ్ళిపెద్దలేమో ఎదురెళ్ళి సాదరంగా స్వాగతిస్తున్నారు.

అదానీగారొచ్చారు, మిట్టల్ గారొచ్చారు.. ఆఖరికి టాటాగారు కూడా వచ్చారు..

"ముంగటేడాది ఎప్పుడో కేరళలో అనుకుంటా.. అందరం అప్పుడు కలిసాం.. మళ్ళీ ఇన్నేళ్ళకి.." వేదికకి దగ్గరగా వేసిన కుర్చీల్లో కూర్చుని ముగ్గురూ ఆప్యాయంగా పలకరించుకున్నారు..

మార్క్ జుకర్‌బర్గ్, బిల్ గేట్స్, సుందర్ పిచాయ్ లాంటి విదేశీ దిగ్గజాలు ఓ వారగా కూర్చుని ముచ్చట్లలో మునిగిపోయారు..

దానికి ఎడంగా ఉన్న అరుగు మీద జంబుఖానాలు పరిపించారు.. వాటి మీద ఆశీనులయ్యి పేకాడుతూ కూర్చున్నారు మన దేశీయదండు అంతా.. అందులో మంచి రికామీగా ఉన్నారు ఒక్కొక్కళ్ళూ.. ఎక్కడ చూసినా విసుర్లు, వేళాకోళాలు, నవ్వులాటలు.. ఇక ఎత్తిపొడుపులకైతే తక్కువలేదు..

వెనుకనుంచి ఏదో హడావుడి మొదలైతే అటుగా చూసారంతా..

"రాండ్రాండి.. ఊళ్ళో పెద్దమనుషులకి ఇప్పటికి తెమిలినట్టుంది.." అన్నాడు యాక్సిస్ బ్యాంక్ అమితాబ్ చౌదరిగారు అప్పుడే కారు దిగి వస్తోన్న డీమార్ట్ ఓనర్ని చూసి..

"ఆదివారం కదా.. ఆఫర్లన్నీ పెట్టుకుని వచ్చేసరికి ఈ టైమైనట్టుంది..!" ఆనంద్ మహీంద్రా చెణుకు విసిరాడు..

"అబ్బా.. ఊర్కొండి ఆనంద్ గారు.. మీకన్నీ హాస్యమే.." నవ్వుతూ అన్నాడు డీమార్టాయన..

"అందర్నీ క్యూ కట్టించుకోడం ఆయనకి అలవాటు మరి.. డీమార్ట్ యజమానిగారు కదా.." అక్కసుగా అన్నాడు వ్యాపారం తగ్గిపోయిన మోర్ మార్కెట్ అధినేత కుమార్ మంగళం బిర్లా..

కిసుక్కుమన్నారు అందరూ..

ఇంతలో అలవాటు ప్రకారం పంతులుగారు మైకులో..

"ఖజానా జ్యూయలర్స్ యజమానిగారు.. వధూవరుల్ని ఆశీర్వదిస్తూ ఓ వెండికంచం.." అని చదవగానే ముక్కున వేలేసుకున్నారంతా..

"మాగొప్పేలే.. చూశారా అన్నయ్యగారూ.. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్సుకి కూడా ఏకంగా కంచం చదివించేసాట్ట.." చప్పరించాడు మహ్మద్ ఖాన్ జ్యులర్స్ ఖాజాగారు ఇస్పేటు ఎనిమిది కింద పడేస్తూ..

ఇంతలో ఏదో కలకలం చెలరేగితే అటుగా చూసారంతా..

"ఏ ఝామనగా పొద్దెక్కింది.. ఇప్పుడా రావటం..?" గబగబా నడిచొస్తోన్న రాహుల్ గాంధీని చూసి నిష్టూరాలాడింది టీనా అంబానీగారు..

"సారీ అత్తయ్యగారూ లేటయ్యింది.. ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయ్ కదా.." సొట్టబుగ్గలతో సిగ్గుపడ్డాడు రాహుల్ గాంధీ..

"ఏవో అల్లుడూ.. దా దా.. బట్టలపెట్టెలో కలరా ఉండలు గట్టిగా వేసినట్టున్నారు.. ఇక్కడికి కొడుతోంది వాసన.. ఈ ఏడదన్నా పప్పన్నం పెట్టించేదేమన్నా ఉందా..?" వేళాకోళంలోకి దిగారు ఎవరో..

ఇంతలో లోపల్నుంచి ఎవరిదో కేక..

"ఇవాంకా ఏంటీ అంటోంది..??"

"చీరకుచ్చిళ్ళు పట్టుకోవాలంట.. ఎవర్నొకర్ని రమ్మంటోంది ఒదినా.."

మళ్ళీ ఏదో కేక వినిపించింది..

"అమెరికా నుంచి తెచ్చుకున్న చెంపలపిన్నులు కనబడటం లేదంట.. ఎవరు తీశారని ఇంగ్లీష్లో అరుస్తోంది.. మొన్న పసుపులో పొటేసినప్పుడు కూడా ఇదే తంతు.."

ఓహో..

మండపానికి దూరంగా వేసిన మూడు కుర్చీల్లో ఇద్దరు పెద్దమనుషులు కూర్చుని తాటాకు విసెనకర్రలతో విసురుకుంటున్నారు..

"ఎన్ని ఏసీలు వేసినాగానీ ఈ విసెనకఱ్ఱల చల్లదనమే వేరు గురువుగారూ.." పక్కనున్న మనిషితో హుషారుగా అంటున్నాడు ఒకాయన..

దానికి రాయితో కొట్టినట్టు మొఖం మాడ్చుకున్నాడు ఆ అవతలి మనిషి..

"నేను విసెనకర్రల్ని పొగుడుకుంటే మీకేమైంది మాస్టారు మొఖం అలా పెట్టారు..?"

"నన్ను అనిల్ గుప్తా అంటార్లెండి.. లాయిడ్స్ ఏసీల కంపెనీ ఓనర్ని.."

బయట కోలాహలం ఇలా ఉంటే.. ఇంటిలోపల పడగ్గదిలో చాలా సీరియస్ గా ఉంది వాతావరణం.. నీతా అంబానీ అందర్నీ నిలబెట్టి దులిపేస్తోంది..

"ఏంటా బిల్ గేట్స్ గారి వరస అసలు..?" తలలొంచుకున్నారు అందరూ..

" మనింట్లో పెళ్ళికొచ్చి స్టాట్యూ ఆఫ్ యూనిటీ దగ్గరికి తిరగడం ఏంటీ అని..?? పెళ్ళికొచ్చిన అతిథిని అలా అక్కడికీ, ఇక్కడికి తిరగండని గాలికొదిలేశామా ఏనాడన్నా.. మన వంశంలోనే లేని కొత్త పద్ధతి.. ఎంత అప్రదిష్ట..?" నిందించింది నీతా..

సమాధానం లేక కండువాలు సర్దుకుంటూ తలలొంచుకున్నారు అందరూ..

"ఎలాగూ ఇంతదూరం వచ్చా కదాని మన పద్ధతులు తెలీక వెళ్లుంటాడ్లే.. దాన్దేముంది.." ఆఖరికి ముఖేశొక్కడే ధైర్యం చెయ్యగలిగాడు నీతాకి బదులు చెప్పడానికి..

"ఫ్లయిటుకి పెట్రోలు ఎవరు కొట్టించారు..?" వెంటనే మరో ప్రశ్నని సూటిగా చూస్తూ సంధించేసింది నీతా..

ఎవరి దగ్గరా సమాధానాలు లేక మళ్ళీ కండువాలు కిందకి దించుకున్నారు..

స్తబ్దుగా మారిపోయింది వాతావరణం..

ఎవరి పనుల్లో వారున్నారు.. ఎవరి సందళ్ళలో వారు మునిగితేలుతున్నారు..

ఇవతల పందిట్లో గంటపాటు ఓపిగ్గా కూర్చుని సెట్లు, డెకరేషన్లు, మేకప్పులు, డ్యాన్సులు, భోజనాలు అన్నిటినీ మౌనంగా పరిశీలించిన ఓ పెద్దమనిషి పక్కనున్న మరో పెద్దాయనతో తన గోడు వెళ్లబుచ్చారు..

"ఎందుకొచ్చిన ఉబుసుపోని పనులండీ ఇవన్నీ, దండగమారి కాకపోతే.. ఆరోజుల్లో నేనూ, మా ఆవిడ ఆఫీసయ్యాకా తిన్నగా హనుమంతుడి గుడికెళ్ళి ఎంచక్కా దండలు మార్చుకుని మళ్ళీ ఇంటికెళ్ళిపోయాం..

ఇప్పటి తరమేమో ఇంత హడావుడి.. పాపం ఈ ముఖేష్ తంతే ఇంత.. రేపొద్దున్న ఎలా నెట్టుకొస్తాడో ఏమో ఈ తింగరోడు.." ఉసూరుమన్నారు ఇన్ఫోసిస్ మూర్తిగారు..!

# పుస్తక లోకం ... విజ్ఞాన విహారం

## సినీ కథ, పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దారితప్పిన యువతను పుస్తకాలతో మార్పు తీసుకురావచ్చని ప్రముఖ తెలుగు సినిమా కథ, పాటల రచయిత, సాహితీవేత్త సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసా, పాస్‌పోర్టు లేకుండా గ్రంథాలయాలు, పుస్తకాలతో విశ్వ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గతంలోకి, భవిష్యత్‌లోకి తీసుకెళ్లేది పుస్తకమేనన్నారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవ, ఆత్మీయ సంబంధాలు పెంపుదలకు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. సమాజంలో మార్పులపై ప్రజలను సామాజిక గీతాలతో చైతన్యపర్చాల్సిన బాధ్యత రచయితలకు, సాహిత్యానికి ఉందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు శ్రీ గౌరీ గ్రంథాలయం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. దరికి చేరిన ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో 40 శాతంకు పైగా ఆరేళ్ల లోపు పిల్లలు అశ్లీల దృశ్యాలు చూస్తున్నారని అందుకు వైజ్ఞానిక సాధనాలే కారణమన్నారు. మొబైల్, అంతర్జాలం వినియోగంపట్ల తల్లిదండ్రులు పిల్లలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సుద్దాల అశోక్ తేజ విజ్ఞప్తి చేశారు. కొన్ని సందర్భాల్లో మొబైల్ విజ్ఞాన దీపం అని, అయితే ప్రస్తుతం శాపంగా మారిందని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకట రమణ, సీనియర్ జర్నలిస్ట్ పి.వి.సీతారామ్, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ బి.ముత్యాలనాయుడు, గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ఉపాధ్యక్షులు కర్రి గంగాధర్, కె.జగ్గారావు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం,గొప్ప మనసు ఉన్న వాలంటీర్ కోరాడ రవి

**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభం మండలం అయినాడ పంచాయతీ కి చెందిన వాలంటీర్ కోరాడ రవి మానవత్వాన్ని చాటుకున్నారు. అయినాడ పంచాయితీ యాతపేట గ్రామానికి చెందిన బాడితిమాను సూరి గత కొంతకాలంగా టీబి వ్యాధితో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం విశాఖపట్నం జిల్లా ప్రభుత్వ టీబీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. పేషెంట్ సూరి ప్రభుత్వ టీబి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వాలంటీర్ విశాఖపట్నం జిల్లా టీబి హాస్పిటల్ వద్దకు చేరుకొని పేషెంట్ కు ఈనెల పింఛను ఇవ్వడం జరిగింది. ఈ విషయం తెలిసిన తోటి వాలంటీర్లు అతని స్ఫూర్తికి, గ్రామస్తులు, స్థానిక నాయకులు అభినందనలు తెలియజేశారు.



# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పద్మనాభ మండలం పొట్నూరు గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గీతం హాస్పిటల్ వైద్యుల సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం జరిగినది. ఈ వైద్య శిబిరం పొట్నూరు మాజీ ఎంపీటీసీ మజ్జి నందీశ్ పొట్నూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రొబ్బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగినది ఈ యొక్క వైద్య శిబిరానికి పొట్నూరు గ్రామం నుండి 175 మంది రోగులు వచ్చి కళ్ళు ముక్కు చెవి దంత జనరల్ చెకప్ లు చేసుకొనను సంబంధిత వ్యాధిగ్రస్తులకు మందులను ఉచితంగా వైద్యులు పంపిణీ చేశారు వీరిలో 30 మందికి మెరుగైన చికిత్స కోసం వైద్యుల సిఫార్సుతో గీతం హాస్పిటల్ కి సిఫార్సు చేశారు ఈ వైద్య శిబిరము ను భీమిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు సందర్శించెను ఈ కార్యక్రమంలో పద్మనాభం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జెడ్పిటిసి కేదాము మాజీ ఎంపీపీ కేలేలావతి మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్ పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు పద్మనాభం మండల ఐటీ టిపి అధ్యక్షులు సంగు శ్రీను పాల్గొన్నారు.

# సొంత ఇంటి ఆశను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం 3 & 4 వార్డుల పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి సొంత ఇంటి కోరికను ఎమ్మెల్యే అలజంగి జోగారావు సహకారం చేసారు.పార్వతీపురం టౌన్: పేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారేనని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం, 3 & 4 వార్డుల పరిధిలో గల గృహ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమక్షలో ఎమ్మెల్యే చేతులు మీదుగా బుధవారం ఎస్ ఎన్ ఏం నగర్ కాలనీలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగనన్న లేఅవుట్లలో స్థలాలు వచ్చిన వారికి ఆ లేఅవుట్ రద్దు కాబడిన వారికి, లేఅవుట్ రీ సైజింగ్ లో స్థలాలు కోల్పోయిన వారికి, 90 రోజుల్లో పెట్టుకున్న వారికి అందరికీ వెంకంపేట ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్ లో ఇళ్ళ స్థలాలను గతంలో మంజూరు చేయడమే కాకుండా నాడు అక్కడ ఇళ్ళ స్థలాలు పొందిన లబ్ధిదారులు అందరికీ ఎమ్మెల్యే పట్టాలు చేయించి వార్డుల వారీగా వారిని గుర్తించి నేరుగా వారి వద్దకే వెళ్లి ఇళ్ళ పట్టాలను ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సమక్షంలో అందజేశారు.ఈ వ్యవహారంలో ఏటువంటి వివక్షతకు, అవినీతికి తావు లేకుండా ఎమ్మెల్యే నేరుగా లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందచేసి వారి జీవితాశయం నెర వేర్చారు. మీరు అందరూ వైఎస్ జగన్ అన్నను గుర్తుపెట్టుకోని ఆయను మళ్లీ వచ్చే ఎన్నికలలో ఆశీర్వదించి సీఎంగా గెలిపించు కోవాలని పిలుపు ఇవ్వడం జరిగింది. మీ అందరూకుడా కృతజ్ఞతను తెలుపుకునే సమయం రానే వచ్చింది అని కావున మీరంతా కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని అని ఎమ్మెల్యే పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్లు కోరాడ శ్రీనివాసరావు నాని, సువ్వాడ లావణ్య, బి ఆనంద్, జీసీఎస్ పట్టణ కన్వీనర్ జి. మాధవ రావు, కన్వీనర్లు గొర్లి శంకరరావు, జల్లు బాబ్జీ, కోరాడ చిట్టి, పాలవలస శ్రీనివాసరావు, ఢిల్లీస్వరరావు, గోవింద్, గృహసారదులు. కార్యకర్తలు, రెవిన్యూ అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గో మాతాయై నమః?

మన దేశీ గో పవిత్రత గురుంచి వివిధ శాస్త్రాలు, వేద వాంగ్మయం ఘోషించి చెప్పే విషయం ఒకటే...గోవుని సేవించు, పూజించు, వాటి ప్రసాదంగా పంచగవ్య ఆధారిత ఉత్పత్తులను వాడి, ఈ లౌకిక రసాయన విష పదార్థాలను దూరం పెట్టు.

దీనిని, సమన్వయం చేస్తూ, మన ఆనంద బృందావనం గోశాల లో అనేక నిత్య వైదిక పూజ సామాగ్రి, మరియు దైనందిన జీవితం లో ఉపయోగించుకునే ఉత్పత్తుల తయారీ మొదలు అయ్యింది.

1. శుద్ధమైన దేశీ ఆవు నెయ్యి 2. ధూప్ స్టిక్స్ 3. గో మయం తో చేసిన వివిధ దేవతా మూర్తులు 4. ఫేషియల్ సోప్ 5. గో అర్క్ 6. దంత మంజరి 7.



షాంపూ 8. మాలిష్ ఆయిల్, 9. దోమల నియంత్రణ కాయిల్ 10. ఫ్లోర్ క్లీనింగ్ ల్విక్విడ్.

**వగైరా వగైరా లభ్యమవుతున్నాయి**

ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం దేశీ గో ఉత్పత్తుల వినియోగం సమాజంలో పెంచాలి, వాటి ద్వారా గో సేవను మన దైనందిన నిత్య జీవితంలో అంతర్భాగం అవ్వాలి అనే ఉన్నతమైన ఉద్దేశ్యం తో ఈ అరంగేట్రం చేయడం జరిగింది.

ఈ మా సామాజిక దృక్పథం తో మొదలు పెట్టిన ప్రయత్నంలో అందరం మన వంతు సహాయం గా పై ఉదాహరించిన ఉత్పత్తులను వీరి ద్వారా సేకరించుకుని, మన నిత్య జీవితంలో వినియోగిస్తూ, మార్కెట్ లో లభ్యమయ్యే రసాయన పదార్థాలు నుండి విడుదల అవుతూ, గో సేవ లో అంతర్లీనమవుదాం.

ఆనంద బృందావనం
సంప్రదించవల్సిన నంబర్:
7036 80 81 82

# ముఖ్యమంత్రికి జిల్లా సమస్యలపై సిపిఎం లేఖ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 7న అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో వైఎస్ఆర్ చేయూత చివరి విడత కార్యక్రమం ప్రారంభానికి, అనకాపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రికి సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం ప్రత్యేకమైన ధన్యవాదములు తెలుపుతూ జిల్లా సమస్యలపై లేఖ రాశారు. జిల్లాల పునర్విభజన తరువాత అనకాపల్లి జిల్లా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దీనికి ప్రత్యేకమైన గ్రాంట్లు కేటాయించాలి. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మాణం చేపట్టాలి. అనకాపల్లిని జిల్లా కేంద్రంగా అభివృద్ధి అయ్యేటట్లు మీరు జోక్యం చేసుకోవాలి. జిల్లాలో వున్న సమస్యలను ఈ క్రింద తెలియజేస్తున్నాము. వాటిని పరిశీలించి పరిష్కరించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

అనకాపల్లి జిల్లాలో ఉన్న ఏటికొప్పాక, తుమ్మపాల, తాండవ షుగర్ ఫ్యాక్టరీలను మూసివేయడంతో ఆ ఫ్యాక్టరీలపై ఆధారపడిన రైతులు, కార్మికులే కాకుండా వీరిపై ఆధారపడిన లక్షలాది మంది వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఈ మూడు ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలి. అనకాపల్లి బెల్లం మార్కెట్ జాతీయంగా పేరు ప్రతిష్టలు కలిగింది. బెల్లం మార్కెట్ కూడా నేడు అనేక ఒడిదడుకులు ఎదుర్కొంటున్నది. రైతులు పండిరచిన పంటలకు మరియు బెల్లం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నాము.

పరవాడ ఫార్మాసిటీలో డెవలపర్‌గా ఉన్న రాంకీ యాజమాన్యం వ్యర్థ రసాయనాలను సక్రమైన పద్ధతిలో శుద్ధి చేయకుండా సముద్రంలోకి వదులుపెడుతోంది. దీనివలన మత్స్య సంపద నాశనమౌతుంది. అలాగే సమీప గ్రామాల్లో ఉన్న చెరువుల్లోకి వ్యర్థ రసాయనాలను విడిచిపెట్టడం వలన వ్యవసాయం సాగు చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని వలన భూగర్భ జలాలు కలుషితమై చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు మంచినీరు త్రాగడానికి వీలులేకుండా వుంది. ఈ కాలుష్యం వలన వివిధ వ్యాధులకు గురౌతున్నారు. బఫర్‌జోన్, గ్రీన్‌బెల్ట్ నిబంధనలను రాంకీ యాజమాన్యం తుంగలోకి తొక్కింది. పరిశ్రమల బయట 250 మీటర్లు పొడవునా గ్రీన్‌బెల్ట్ పెంచవల్సి వుంది. కాని ఆ విధంగా పెంచకుండా తాడి గ్రామానికి అనుకొని పరిశ్రమలకి రాంకీ యాజమాన్యం భూములు అమ్మకానికి పెట్టింది. కాలుష్యకోరల్లో చిక్కుకున్న తాడి గ్రామాన్ని తరలించాలి.

అచ్యుతాపురం ఎస్ఇజెడ్, పరవాడ ఫార్మా ఎస్ఇజెడ్, హెటిరో, దక్కన్ కెమికల్స్, ఇతర పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ చేసినప్పటికీ ఎక్కడా అమలు చేయడంలేదు. నిర్వాసితులు, స్థానిక ప్రజల పట్ల కంపెనీల యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యదోరణితో వున్నాయి. రాంబిల్లి మండలంలో గల నేవీ (ఎన్ఎఒబి) నిర్వాసితులకు నేటికీ చట్ట ప్రకారం పరిహారం అందలేదు. అలాగే భూ నిర్వాసితులకు, సముద్రంపై వేటాడే మత్స్యకారులకు, చేతివృత్తిదార్లుకు, రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి రావల్సిన నష్టపరిహారం ఇవ్వలేదు. శారద, వరహా నదుల్లో వేటాడే మత్స్యకారులందరూ గతంలో 5 నెలలు పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా తెప్పల మీద ఆధారపడిన వారికి 2 లక్షాల 50వేలు, ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు రేషన్ కార్డుకు 1లక్షా 30వేలు ప్యాకేజీ ఇస్తామన్నారు. నేటికీ దీనిని పూర్తి స్థాయిలో అమలుచేయడంలేదు. ఎన్ఎఒబి నిర్మాణ పనుల్లో కూడా నిర్వాసితులకు ఉపాధి కల్పించడంలేదు.

నక్కపల్లి మండలంలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలి. జిరాయితీ భూములతో సమానంగా డీ.ఫారం, సాగుభూములకు నష్టపరిహారం చెల్లించాలి. వ్యవసాయ కార్మికులకు ప్యాకేజీ ఇవ్వాలి.

నాన్‌షెడ్యూల్ మండలాల్కెన దేవరాపల్లి, చీడికాడ, వి.మాడుగుల, రావికమతం, రోలుగుంట, గొలుగొండ, నాతవరం, కోటవురట్ల మండలాల్లో గిరిజనలు సాగుచేస్తున్న భూములకు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలివ్వాలి. మరియు నాన్‌షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటించాలి. అనకాపల్లి జిల్లాకు ఐఎఎస్ ఆఫీసర్‌తో కూడిన ఐటిడిఎను ఏర్పాటు చేయాలి.

జిల్లాలో రోడ్లు మరమ్మతులకు గురై అస్తవ్యస్తంగా వున్నాయి. వెంటనే నిధులు కేటాయించి రోడ్లు వేయాలి.

**ఆసుపత్రులు :** అచ్యుతాపురం, పరవాడ ఎస్ఇజెడ్‌లలో వున్న ఫార్మా కంపెనీల్లో తరుచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీనితో సకాలంలో వైద్యం అందక అనేక మంది కార్మికులు మరణిస్తున్నారు. కనుక అచ్యుతాపురం కేంద్రంగా ఇఎస్ఐ 100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే నిర్మాణం చేపటాలి. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి. అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ ఆసుపత్రిని 500 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి. వైద్యులు, వైద్య సిబ్బంది, పారిశుద్య కార్మికుల పోస్టులు భర్తీ చేయాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనులు వేగవంతంగా ప్రారంభించి పూర్తి చేయాలి.

అచ్యుతాపురం మండలం పూడిమడకలో జట్టి నిర్మాణం చేపట్టాలని ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జట్టి నిర్మాణం చేపట్టాలని మత్సకారులతో పాటు స్థానిక ఎమ్మెల్యేతో సహా అందరూ ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఆమోదించారు. కాని నేటికీ ఆ జట్టి నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. ఈ విషయంపై మత్స్యకారులు తీవ్ర నిరాశతో వున్నారు. వెంటనే నిధులు కేటాయించి జట్టిని నిర్మించాలి.

బాబు జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి నీటి ప్రాజెక్టు పూర్తి అయితే 8 లక్షల ఎకరాలకు, 30లక్షలు జనాభా ఉన్న 1200 గ్రామాలకు త్రాగునీరు అందుతుంది. కావున ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేయాలి. జిల్లాలో ఉన్న రైవాడ, కళ్యాణలోవ, తాండవ రిజర్వాయర్లు, గ్రోయిన్స్,ఆవల్లో పూడికలు తీయించి మరమ్మత్తులు చేయించాలి.

రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరయిన శారద నదిపై పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (పిఎస్‌పి) ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నదిపై పిఎస్‌పి ఏర్పాట్కెతే 15,344 ఎకరాల రైవాడ ఆయకట్టు దెబ్బతింటుంది. ఈ నీటివనరులను పవర్ ప్రాజెక్టుల కు కేటాయిస్తే రైవాడ జలాశయం నిరుపయోగంగా మారుతుంది. అలాగే విశాఖ నగర ప్రజానీకానికి త్రాగునీటికి ఇబ్బంది వస్తోంది. కావున పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును నిలుపుదల చేయాలని కోరారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ 6 పథకాలపై ప్రచారం చేస్తున్న టీడీపి యువనేత కొట్టగుళ్లి సుబ్బారావు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం చింతల వీధి పంచాయతీ బిమాసింగి, నడిమి వీధి, ఆడరు మేట, ఉబేడి పుట్టు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి మేని పేస్తో ల్లో ఉన్న అరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్త ప్రజలల్లో టీడీపి కేడర్ లో నూతన ఉత్తేజం తెస్తున్న టీడీపి యువ నేత నేత కొట్టగుల్లి సుబ్బారావు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీ మాటలు అబద్ధం నీ చేతలు అబద్ధం.

**నాడు - నేడు మరో అబద్ధం.**

రంగులేయడం తప్ప 5 ఏళ్లలో కనీసం ఒక్క టీచర్ నియామకం కూడా జరగలేదు.

రాష్ట్రంలో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలు 12,386. పబ్లిసిటీ మీద పెట్టిన శ్రద్ధలో సగం పాఠశాలల మీద పెట్టివుంటే విద్యార్థులకు ఈ ఖర్మ తప్పేది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థుల మరణాలు మా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువ అయ్యాయని దీనికి బాధ్యులు ఎవరు జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి టీడీపి జనసేన తోనే సాధ్యం అవుతుంది అన్నారు. గర్భిణీ స్త్రీ శోభ భూదేవి పూట బొయ్యే బిడ్డ కూడా భరోసా ఇస్తూ ఆరోగ్యం బాగ చూసుకోవాలని 5000 ఈవడం జరిగింది. ఈ కార్యక్రమంల్లో ఎక్స్ జడ్పీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ గారు, ఎక్స్ మార్కెట్ చైర్మన్ బొర్రా విజయ రాణి గారు, మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, టీఎన్ఎస్ఎఫ్ వినోద్, చిట్టిబాబు మాజీ వర్డ్ మెంబర్, నర్సింహమూర్తి, కిముడు బలరామ్, శోభా ప్రసాద్, పతుని సత్తిబాబు గ్రామ పెద్దలు తెలుగింటి ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆధునికరించిన శాంతి పార్కును పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని శారదా నది ఒడ్డున ఆధునికరించిన శాంతి పార్కును జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ బుధవారం పరిశీలించారు. 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జీ.వీ.ఎం.సీ అధికారులు ఆయనతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు చాలా బాగా వచ్చిందని వర్క్ కు డిజైన్ చేసిన ఆర్కుటెక్ అధికారులను అభినందించారు.

కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ పార్కుకు నిధులు మంజూరు చేసినందుకు అనకాపల్లి ప్రజలు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, వైకాపా కార్యదర్శి గైపూరి రాజు పార్టీ నాయకులు.. పలకా చంటి, కోన ఉమా , ఈతలపాక శివ, పేలూరి కళ్యాణ్, డొంక సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మైహోమ్ సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో ములకలాపల్లి గ్రామం నందు గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) వారు సి.ఎస్.ఆర్ నందు భాగంగా పులపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లక్కవరం, క్రిష్ణాపురం, గూండ్రుబిల్లి గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం 9.గం.ల నుండి సాయంత్రం 5గం. ల వరకు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 266 మందికి నిపుణులైన వైద్యులతో జనరల్, గైనిక్, దంతములు కళ్ళు,హెచ్.బి. పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు అందజేసినట్లు ఫ్యాక్టరి వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వి.హెచ్. చౌదరి బుధవారం నాడు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా( సి.ఎస్.ఆర్)నందు మైహోమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నిపుణులైన వైద్యులతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, పిల్లలందరూ వైద్యులతో తనిఖీ చేయించుకొని తగిన మందులు తీసుకోవాలని తెలియజేసారు. పిల్లలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని, విద్యార్థిని,విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థితికి వెళ్ళాలని తెలియజేసారు.ఈ కార్యక్రమములో ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ (వర్క్),వి.హెచ్. చౌదరి, జి.ఎమ్ (ఆపరేషన్స్)బి. రామస్వామి , సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) శ్రీ ఎల్. శ్రీనివాసరావు , ఓ.హెచ్.సి ఇన్ చార్జ్. బి. రాజు , పాఠశాలల ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న నగర మేయర్ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ని స్మరిస్తే సకల పాపాలు తొలగిపోతాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. బుధవారం ఆమె పెదగదిరిలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి 23 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని, మహాశివరాత్రి పురస్కరించుకొని మార్చి 4వ తేదీ నుండి 8 వ తేదీ వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నగర అభివృద్ధి తో పాటు నగర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అయ్యేవిధంగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ప్రెసిడెంట్ కోల బంగారయ్య, సెక్రటరీ చల్లా రాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ రావాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పేదలంతా ఆనందంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.

తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యత్యాసాన్ని గమనించాలని ఆ ప్రభుత్వం కంటే జగనన్న ప్రభుత్వం మెరుగైన సేవలు అందించిందనుకుంటేనే ఆశీర్వదించాలని కోరారు. జీకే వీధి మండలం దారకొండ గ్రామ సచివాలయాన్ని భాగ్యలక్ష్మి బుధవారం ప్రారంభించారు.

గతంలో ఏ పని కావాలన్నా మండల కేంద్రంలోనో జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే తప్ప మరొక మార్గం లేదన్నారు. కానీ లేదు వ్యవసాయ పనిముట్లు కావాలన్నా, సర్టిఫికెట్ కావాలన్నా, ఇతర ఏ అవసరాలు తీర్చుకోవాలన్నా మీ గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్తే చాలు అని ఆమె చెప్పారు. ఇంత గొప్ప వ్యవస్థను తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డి కి గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. జీకే వీధి మండలం భౌగోళికంగా చాలా పెద్దది అందులోనూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని ఈ మండల ఈరోజు అభివృద్ధి దిశగా అడుగులు పడుతుండడం జగన్ గారి సీఎం అయ్యాకే అన్నారు. ఇప్పుడూ మీ గ్రామంలో సచివాలయం, మీ గ్రామంలో స్కూల్, వెల్ నెస్ సెంటర్, ఆర్ బీకే కేంద్రాలను ఈరోజు మనం చూడగలుగుతున్నామన్నారు. ఇదంతా అభివృద్ధిలో మార్పు కాదా? అని ఆమె అన్నారు. సంక్షేమ పథకం అంటే తెలియని వారు కూడా ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచన విధానం వల్ల ఆర్థిక అభివృద్ధి దశగా సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొంది అడుగుల వేస్తున్నారు. గతంలో అధికారులు ఎలా ఉంటారో చూడని గిరిజనలు ఈరోజు వాళ్ళ గ్రామంలోనే సచివాలయంలోని అందుబాటులో ఉండే వారి సమస్యలు పరిష్కరించే వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చారని అంటే ఇంతకన్నా పెద్ద మార్పు ఇంకేం కావాలన్నారు. పేదల మంచి కోరే నాయకుడు ఎప్పుడూ ఉండాలని రెండు నెలల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ బాధ్యతను స్వీకరిస్తేనే పథకాలన్నీ కొనసాగుతాని మనమంతా సంతోషంగా ఉంటామని చెప్పారు.



**ఒక దారకొండ పంచాయతీకే 450 ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలిచ్చాం**

పోడు వ్యవసాయ మీద జీవనం సాగిస్తున్న గిరిజన రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ఆదివాసీలకు ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలిచ్చిన విషయం గుర్తు చేస్తూ ధారకొండ పంచాయతీ ఒక్క దాని పరిధిలోని 450 ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలివ్వడం జరిగిందని చెప్పారు. టిబిటి నాన్ టిబిటి ద్వారా దారకొండ ఒక పంచాయతీకి 27 కోట్ల రూపాయల ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో అందించిందన్నారు.

**అర్హులకు ఇళ్ల పట్టాలు**

సొంతింటి కల నెరవేర్చడం కోసం అరకులైన ప్రతి ఒక్కరికీ జగన్మోహన్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేసి మరి ఇంటి పట్టాలను అందిస్తున్నారన్నారు. ఈ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం కూడా లక్ష 80 వేల రూపాయలు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, స్థానిక ఎంపిటిసి రామన్న, ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ , వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ , సీనియర్ ఎంపిటిసి సాంబమూర్తి, గుమ్మరేవుల సర్పంచ్ కమల, సీనియర్ సర్పంచ్ కొర్ర దుర్గో, నాయకులు మోహన్ రావు, అంజి, గోపాల్, సతీష్, స్వర్ణలత, లోవ, చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి , చింతపల్లి ఎంపిటిసి పద్మ, నాయకులు , కార్యకర్తలు అధికారులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాలకులు బీసీలను ఓట్ బ్యాంక్ గా వాడుకుంటున్నారు వారిని అన్ని విధాల ఆదుకోవడం లేదని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు మొల్లి రమణబాబు ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీలకు రావలసిన రాయితీలు కనుమరుగు అయ్యాయి. ప్రస్తుత ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ రుణాలు ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు అన్నారు.34% ఉన్న రిజర్వేషన్ ను 24% కు కుదించారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీ జనాభా...ప్రాధాన్యత మాత్రం చాలా తక్కువ రాష్ట్రంలో బీసీలు 139 కులాలు ఉండగా ఒక 5 6 కులాలకు సంవత్సరానికి కులవృత్తి పరికరాలు కొనుగోలు చేయుటకు పదివేలు రూపాయలు ఇచ్చినంత మాత్రాన బీసీ కులాలు అన్ని మీకు ఓట్ వెయ్యాల?

తక్షణమే రాబోయే ప్రభుత్వంలో బీసీ కార్పరేషన్ రుణాలు మంజూరు చేయాలని అలానే 34% ఉన్న బీసీల రిజర్వేషన్ ని 50%నికి పెంచాలి...

రాబోయే ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ పై ఉన్న అంశాలు అన్నీ ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం తరుపున డిమాండ్ చేశారు.

## చాత్రోపాధ్యాయుల బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఒకటవ వార్డు, జివియంసి, ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఛాత్రోపాధ్యాయులు బోధనాభ్యసన సామాగ్రి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గత పది రోజుల నుండి భీమునిపట్నం ప్రభుత్వ డైట్ చాత్రపాధ్యాయులు బంగ్లా మిట్ట పాఠశాలలో బోధన నిర్వహిస్తూ విద్యార్థులకు వినూత్న రీతిలో అర్థమయ్యే విధంగా చక్కని స్థానిక వనరులు వినియోగించుకుని బోధనాభ్యసన సామాగ్రి తయారు చేసుకుని ఒకటి నుండి అయిదు తరగతులకు చక్కని బోధన నిర్వహించారని తెలియజేశారు.కవులు, రచయితలు, పద్యాలు, గేయాలు, ఫ్లాష్ కార్డ్స్ అంశాలతో బోధన అందించారని వివరించారు. చాత్రోపాధ్యాయులు ప్రేమ జ్యోతి, శ్రీజ, హైమ, యామిని ఈ కార్యక్రమాలను నిర్వహించారని తెలియజేశారు. ఇంత చక్కని నైపుణ్యం కలిగిన చాత్రోపాధ్యాయులను అందించినందుకు భీమునిపట్నం డైట్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులకు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుగత మల్లిక పాల్గొన్నారు.




## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676